## రిజర్వేషన్‌ల కేటాయింపుతో
# ఆశావాహులకు భంగం



- టికెట్ ఆశతో వార్డుల్లో సేవా కార్యక్రమాలు చేసిన నాయకులు - రిజర్వేషన్ దక్కకపోవడంతో తీవ్ర నిరాశలో ఆశావాహులు
- బిసిలు అధికంగా ఉన్న చోట ఎస్టీ, ఎస్సీల రిజర్వేషన్‌లు - ఎస్సీ,ఎస్టీలు అధికంగా ఉన్న చోట బిసి రిజర్వేషన్‌లు

2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల రిజర్వేషన్‌లు ఖరారు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో వివిధ పార్టీలకు చెందిన ఆశావాహులకు తమకు రిజర్వేషన్ దక్కకపోవడంతో ఒక్కసారిగా భంగపాటుకు గురైయ్యా రు. ఏం చెయాలో పాలుపోక అయోమయంలో పడ్డారు.


# వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 20 జనవరి 2026 16 పేజీలు




# వనదేవతకు ప్రణమిల్లి..



2లో

- మేడారం అభివృద్ధిలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతమేనన్న సీఎం రేవంత్ రెడ్డి
- మూలవాసుల చరిత్రకు శిల్పరూపం ఇచ్చిన మహోన్నత ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే..
- ఆదివాసీ బిడ్డగా సీతక్క చేసిన కృషి ఫలితం... మేడారం పునర్నిర్మాణం..





పసుపుకుంకుమలే దైవంగా.. బెల్లమే బంగారంగా.. బండారే భరోసాగా... రూపమే లేని వనదేవతల ఆరాధనకు పెట్టింది పేరైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర పునర్నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి ప్రాజెక్టు కాదు.సీతక్క మహోన్నత సంకల్పానికి సీఎం రేవంత్ రెడ్డి కార్యరూపం ఇచ్చిన పాలనాత్మక సమన్వయానికి ప్రతీకనే నయా మేడారం. దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారంలో ..251 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాజకీయాలకతీతంగా ఆదివాసీ ఆత్మగౌరవ పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుగా నిలిచాయి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త






## మళ్లీ గుడుంబా గుప్పు

- రహస్య ప్రాంతాల్లో తయారీ కేంద్రాలు
- పల్లెల్లో చెలరేగుతున్న తయారీదారులు
- ఎక్సైజ్ శాఖ చర్యలు శూన్యం



2లో




# వనదేవతకు ప్రణమిల్లి..

## మేడారం అభివృద్ధిలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతమేనన్న సీఎం రేవంత్ రెడ్డి

## మూలవాసుల చరిత్రకు శిల్పరూపం ఇచ్చిన మహోన్నత ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే..

## ఆదివాసీ బిడ్డగా సీతక్క చేసిన కృషి ఫలితం...మేడారం పునర్నిర్మాణం..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

పసుపుకుంకుమలే దైవంగా.. బెల్లమే బంగారంగా.. బండారే భరోసాగా... రూపమే లేని వనదేవతల ఆరాధనకు పెట్టింది పేరైన మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర పునర్నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి ప్రాజెక్టు కాదు.సీతక్క మహోన్నత సంకల్పానికి సీఎం రేవంత్ రెడ్డి కార్యరూపం ఇచ్చిన పాలనాత్మక సమన్వయానికి ప్రతీకనే నయా మేడారం. దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారంలో ..251 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాజకీయాలకతీతంగా ఆదివాసీ ఆత్మగౌరవ పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుగా నిలిచాయి.

### మనవడితో నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి.

సోమవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి పునర్నిర్మాణం చేసిన సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని భక్తులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన మనవడితో కలిసి నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకున్నారు. అంతకు ముందే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల ప్రాంగణంలో మంత్రి సీతక్క మంత్రివర్గ సహచరులకు పట్టు వస్త్రాలు అందజేశారు.గద్దెల ప్రాంగణంలో ఉన్న భక్తులతో సీఎం కరచాలనం చేశారు.

### మేడారం కేవలం జాతర కాదు.. ఇది ఆదివాసి అస్తిత్వ చరిత్ర.

మేడారం జాతర పనులను అత్యంత వేగంగా చేయడం వెనుక, సీఎం తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసిన మంత్రి సీతక్క నిబద్ధత స్పష్టంగా కనిపించింది. "మేడారం కేవలం జాతర కాదు.. ఇది గిరిజన చరిత్ర.సీఎం దృష్టి మేడారం పునర్నిర్మాణాన్ని సాధారణ మౌలిక వసతుల అభివృద్ధిగా కాకుండా ఆదివాసీ నాగరికతకు శాశ్వత గుర్తింపుగా చూడాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టి.అందుకే బడ్జెట్ కేటాయింపుల నుంచి రూపకల్పన వరకు ఎక్కడా రాజీ పడలేదు.అభివృద్ధి పేరుతో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు భంగం కలగకూడదన్న ఆలోచనను సీఎం స్పష్టంగా వ్యక్తం చేయగా,ఆ దిశలోనే మంత్రి సీతక్క కార్యాచరణను రూపొందించారు.సీఎం ఆలోచనలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండ సురేఖ కార్యాచరణను సీఎం ఇచ్చిన ఆదేశాలను కేవలం ఫైలులకే పరిమితం చేయకుండా భూమిపైకి తీసుకువచ్చిన బాధ్యతను భుజాన వేసుకున్నారు.



### ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట

కోయ పెద్దలతో సంప్రదింపులు,శిల్ప నమూనాల ఎంపిక,తాళపత్రాల్లోని చరిత్రకు శిల్పరూపం, మూడు నెలల్లో పనుల పూర్తి లక్ష్యం ఇవన్నీ చరిత్ర పుటల్లో సీతక్క పేరు సువర్ణాక్షరాలతో లికించబడే సమయమిదే.ఈ ప్రతి అంశంలోనూ సీఎం,మంత్రి సీతక్క మధ్య నిరంతర సమన్వయం కొనసాగింది. అవసరమైన చోట సీఎం వెంటనే నిర్ణయాలు తీసుకోగా, వాటిని అమలు చేయడంలో సీతక్క వేగం చూపించారు.

### మహోన్నత ఆవిష్కారానికి 100 రోజులు

100 రోజుల్లో మహాకార్యం.. పాలన సమన్వయానికి ఉదాహరణే నేటి మేడారం. సెప్టెంబర్ 23న సీఎం రేవంత్ రెడ్డి పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, మూడు నెలల్లోనే పనులు పూర్తవడం పాలనలో సమన్వయం లేకపోతే సాధ్యం కాని విషయం. సీఎం స్థాయిలో నిర్ణయాలు వేగంగా రావడం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క క్షేత్ర పర్యవేక్షణ నిరంతరం జరగడం ఈ ప్రాజెక్టును మైలురాయిగా మార్చింది.

### ఆదివాసీ సంస్కృతికి ప్రభుత్వ రక్షణ

మేడారం అభివృద్ధిలో సీఎం, మంత్రి సీతక్కల ఉమ్మడి లక్ష్యం ఒక్కటే. "ఆదివాసీ సంస్కృతిని తాకకుండా, తుడిచిపెట్టకుండా, భవిష్యత్తు తరతరాలకు అందించాలి." ఇదే వారి లక్ష్యంగా ముందుకు సాగింది.4 వేల టన్నుల గ్రానైట్‌పై చెక్కిన 7 వేల శిల్ప చిత్రాలు, ఆదివాసీల జీవన విధానాన్ని, పోరాట చరిత్రను, దేవతారాధనను సజీవంగా చూపిస్తున్నాయి.ఇది సీఎం విధానానికి, సీతక్క అమలుకు వచ్చిన ఫలితం.

### భారీ భద్రత నడుమ మేడారం.

భద్రతలోనూ ఉమ్మడి వ్యూహం అమలు చేశారు. మేడారం జాతర భద్రత విషయంలోనూ సీఎం,సీతక్కల సమన్వయం కనిపించింది. సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం చేస్తే,అరణ్య ప్రాంత భౌగోళికతను అర్థం చేసుకుని అమలు సూచనలు ఇచ్చింది మంత్రి సీతక్క."మేడారం 2.0 యాప్లో, ఏఐ డ్రోన్లు, హీలియం బెలూన్లు, జియోట్యాగ్ వ్యవస్థ వంటి సాంకేతిక పరిజ్ఞానంప్రణాళికలో సీఎం ముద్ర, అమల్లో మంత్రి సీతక్క పట్టు స్పష్టంగా కనిపిస్తోంది.

### సీతక్క ముద్రతో మేడారంలో మరో చరిత్రకి నాంది..

సమన్వయ పాలన మేడారం పునర్నిర్మాణంలో మైలురాయిగా నిలిచింది.మేడారం పునర్నిర్మాణం ఒక ఆలయ అభివృద్ధి మాత్రమే కాదు. సీఎం రేవంత్ రెడ్డి విధాన దృక్పథానికి, మంత్రి సీతక్క కార్యనిబద్ధతకు మధ్య ఉన్న బలమైన సమన్వయానికి నిదర్శనం.అరణ్య ఆరాధనకు శిల్పరూపం ఇచ్చిన ఈ ఘట్టం సీతక్క కృషి చిరస్థాయిగా చరిత్రలో గుర్తుండి పోతుందన్న అభిప్రాయం భక్తుల్లో వ్యక్తమవుతోంది.



## రిజర్వేషన్‌ల కేటాయింపుతో

# ఆశావాహులకు భంగం

- టికెట్ ఆశతో వార్డుల్లో సేవా కార్యక్రమాలు చేసిన నాయకులు
- రిజర్వేషన్ దక్కకపోవడంతో తీవ్ర నిరాశలో ఆశావాహులు
- బిసిలు అధికంగా ఉన్న చోట ఎస్టీ, ఎస్సీల రిజర్వేషన్‌లు
- ఎస్సీ,ఎస్టీలు అధికంగా ఉన్న చోట బిసి రిజర్వేషన్‌లు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల రిజర్వేషన్‌లు ఖరారు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో వివిధ పార్టీలకు చెందిన ఆశావాహులకు తమకు రిజర్వేషన్ దక్కకపోవడంతో ఒక్కసారిగా భంగపాటుకు గురైయ్యారు. ఏం చెయాలో పాలుపోక అయోమయంలో పడ్డారు. గత రెండు సంవత్సరాలుగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు తమ తమ వార్డుల్లో పలు సేవాకార్యాక్రమాలు చేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల పోరులో బరిలో నిలువాలనుకున్నారు. రిజర్వేషన్‌లు తారుమారు కావడంతో వారి ఆశలు అడియాశలైయ్యాయి. కొందరు నాయకులు తమ సొంత డబ్బులు వెచ్చించి మరీ వార్డుల్లో పనులు చేశారు. గత సంవత్సరం పైబడి ఎదురు చూసిన వారికి రిజర్వేషన్ దక్కకపోవడంతో తీరని నష్టం వాటిల్లిందని పలువురు ఆశావాహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### –ప్రక్క వార్డుల వైపు చూస్తున్న ఆశావాహులు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్‌లు తమకు దక్కకపోవడంతో కొందరు నాయకులు తమకు రిజర్వేషన్ వార్తించే వార్డుల్లో పోటీలో దిగాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఆ వార్డులో అప్పటికే ఉన్న అర్హులు తమకే టికెట్ వస్తుందని అని ధీమా వ్యక్తం చేస్తూ వార్డులోని ఓటర్లను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీంతో అధిష్టానం ఎవరి వైపు మొగ్గుచూపుతుందో వేచి చూడాల్సిందే.

### –పలు వార్డుల్లో ఆయా వర్గాలకు దక్కని ప్రాధాన్యం:

మున్సిపల్ రిజర్వేషన్ కేటాయింపుతో పలువురు నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వార్డుల్లో ఎస్టీ సామాజికి వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్న చోట బిసి రిజర్వేషన్ రావడం, బిసిలు అధికంగా ఉన్న చోట ఎస్టీ, ఎస్సి రిజర్వేషన్ రావడం విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యంతో పాటు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రాతిపదికన రిజర్వేషన్‌లు తీశారోనని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్‌ల కేటాయింపు రసవత్తరంగా సాగనుందనడంలో సందేహం లేదు.





సీఎం రేవంత్ రెడ్డికి పట్టు వస్త్రాలు అందిస్తున్న సీతక్క, సమ్మక్క గద్దె వద్ద నమస్కరిస్తున్న సీఎం, మనవడితో కలిసి నిలువెత్తు బంగారం సమర్పిస్తున్న సీఎం




గద్దెల ప్రాంగణంలో మంత్రులతో సీఎం, పట్టు వస్త్రాలతో గద్దెల వద్దకు వస్తున్న సీఎం.



సీఎం పర్యటనలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, జారే ఆదినారాయణలతో పీర్ల కృష్ణబాబు




సమ్మక్క గద్దె దగ్గర మొక్కుకుంటున్న మంత్రి పొంగులేటి, మంత్రి సీతక్క, రేవంత్ రెడ్డి కుటుంబం



గద్దెల వద్దకు కుటుంబ సమేతంగా వస్తున్న సీఎం

# "బార్"లను తలపిస్తున్న బెల్ట్‌షాపులు..!!

**- గ్రామాల్లో ఏనీటైం మద్యం**

**- పేరుకు కిరాణం... విక్రయించేది మద్యం**

**- పచ్చని సంసారాల్లో మద్యంచిచ్చు**

**- సెలవుదినాల్లో జోరుగా విక్రయాలు**

**- "బెల్ట్"లకు డోర్ డెలివరీ చేస్తున్న వైన్‌షాపులు..!**

బచ్చన్నపేట, జనవరి 19 ప్రభాతవార్త :

గ్రామాల్లో బెల్ట్ షాపులదందా జోరుగా సాగుతోంది.. పల్లెలు, మారుమూల గ్రామాలు రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. అనేక మందిబెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గు ల్ల చేసుకుంటున్నారు. అప్పులుచేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి. బచ్చన్నపేట మండలంలోని అధికారిక వైన్ షాప్‌కు నిత్యంవచ్చే మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరకు అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు క్వార్టర్ పై రూ.30, హాఫ్‌పై రూ.60 ఫుల్‌పై రూ.120, బీర్ పై రూ.40 అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్‌షాపుల్లో ఉండే ప్రతీ ఒకబ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతీఒక్క గ్రామంలో వీధి వీధికి బెల్ట్ షాపులు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు,




పోలీసు అధికారులు కేవలం గుడుంబా స్థావరాలపై దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- గ్రామాల్లో ఎనీ టైం మద్యం..:**

పట్టణ ప్రాంతాల్లో రాత్రి సమయంలో మద్యం దొరుకదు. కానీ మండలకేంద్రంలో, గ్రామీణ ప్రాంతాల్లో ఏ మధ్య రాత్రి అయిన బెల్ట్ షాప్ తలుపు తట్టితే చాలు ఏటీఎం లాగా కావలసిన మద్యం ప్రత్యక్షం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యంప్రియుల వ్యవహారం ఉంది. ఏదేమైనా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాకంతో ప్రధానంగా యువత పెడదారిలో పయనిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడా అర్థంకాని పరిస్థితి నెలకొంది.

**-పేరుకు కిరాణం.. విక్రయించేది మద్యం..:**



మండలంలోని పలు గ్రామాలలో ఎక్కువమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్‌లో పెట్టుకుని మరీ విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు మద్యం ప్రియులు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.

**-పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు..:**

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్టాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు విపిస్తున్నాయి

# సర్పంచ్ గిరి..! మిగిల్చింది అప్పుల సిరి..!!

**- పల్లెపోరులో పరువుకోసం ఆరాటం**

**- ఓటమితో అప్పులపాలు**

**- పొగడ్తలతో ముంచెత్తిన నేతలు**

**- బలిపశువులైన అభ్యర్థులు**

**- నమ్మించి నట్టేటా ముంచిన ఓటరుదేవుళ్లు**

**- తాకట్టులో బంగారం..! వేలంలో సొంతభూమి..!!**

రఘునాథపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల రణం ముగిసింది..... గ్రామాలపై రాజకీయ ముసుగు తొలగింది. కానీ, ఆ ఎన్నికలు మిగిల్చిన ఆర్థిక గాయాలు మాత్రం అభ్యర్థుల ఇళ్లను దహించివేస్తున్నాయి. పల్లె గద్దెపై పాగా వేయాలన్న మోజు, నువ్వు కాకపోతే ఇంకెవరు..? అన్న పార్టీపెద్దల పొగడ్తలు వెరసి సామాన్య కార్యకర్తలను, మధ్యతరగతి నాయకులను అప్పుల ఊబిలోకి నెట్టేశాయి. గెలిచిన వాడు గర్వంతో ఊరేగుతుంటే.. ఓడినవాడు మాత్రం అప్పుల వాళ్లకు మొహం చాటేయలేక, ఊర్లో తలెత్తుకోలేక కుమిలిపోతున్నాడు.

**- పొగడ్తల పల్లకి.. అప్పుల ముళ్లు..!**

గ్రామాల్లో దశాబ్దాలుగా పార్టీజెండా మోస్తున్న నిఖార్సైన కార్యకర్తలను చూసి జిల్లాస్థాయి నేతలు గాలం వేశారు. నీకున్న చరిష్మా ముందు ఎవరూ పనికిరారు.. నువ్వు నిలబడితే చాలు గెలుపు నీ కాళ్ల దగ్గరకు వస్తుంది అంటూ ఊద రగొట్టి నామినేషన్ వేయించారు. తీరా ఖర్చుముదిరేసరికి ఆ నాయకులు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకోవడంతో, అభ్యర్థులు తమకున్న ఆస్తులను తెగనమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

**- తగ్గేదే లేదంటూ.. తాయిలాల వెల్లు..!**

ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు అపర మర్యాద రామన్నలుగా మారిపోయారు. నామినేషన్ వేసిన రోజునుంచి ఫలితాల దాకా గ్రామాల్లో పొయ్యి వెలగలేదు. ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనాలు, సాయంత్రం మద్యం ఏరులైపారింది. ఆదివారం వస్తేచాలు మటన్ విందులతో ఊర్లన్నీ ఘుమఘుమలాడాయి. తెలంగాణ కళాకారులను లక్షలు పోసి రప్పించారు. జన సమీకరణకోసం ఆడవారికి రూ.300, మగవారికి రూ.500 చొప్పున కూలీ చెల్లించి మరీ జై కొట్టించుకున్నారు.

**- భారీ గజమాలలు..:**

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వస్తే క్రేన్లతో భారీ గజమాలలు వేసి తమ భక్తిని చాటుకున్నారు.

**- చివరి రాత్రి... చిల్లు పడ్డ జేబు..!**

పోలింగ్‌కు ముందురోజు రాత్రి మండలం ప్రాంతంలో నోట్ల వర్షం కురిసింది. ఊరి జనాభాను బట్టి ఓటుకు రూ.2వేల నుండి రూ.20 వేలవరకు పంపిణీ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నగదుకోసం కొందరు అభ్యర్థులు తమకున్న సాగు భూములు, ప్లాట్లను సగం ధరకే విక్రయించగా, మరి కొందరు భార్య మెడలోని పుస్తెల తాడును, ఇంట్లోని నగలనుతాకట్టు పెట్టి మరీ ఓటర్ల కాళ్ళ దగ్గర పోశారు. ఆశలు ఆవిరి.. మిగిలింది మనోవేదన..!తీరా ఫలితాలు వచ్చాక సీన్ తారుమారైంది. తిన్నవాళ్లు, తాగినవాళ్లు అందరూ ఓట్లేశారని నమ్మిన అభ్యర్థులకు ఓటమి షాక్ ఇచ్చింది. గెలిచిన వారు విజయోత్సవ ర్యాలీల్లో మందు, విందులతో కేరింతలు కొడుతుంటే.. ఓడిన వారు మాత్రం అప్పులవాళ్ల భయంతో ఇళ్లు వదిలి వెళ్తున్నారు. పదవి వస్తుందని ఆశపడ్డాం.. కానీ ఇప్పుడు ఆస్తిపోయి, పరువు పోయి రోడ్డున పడ్డాం అంటూ బాధితులు తలలు పట్టుకుం టున్నారు. మొత్తానికి సర్పంచ్ ఎన్నికలు పల్లెల్లో ఆర్థిక వినాశనాన్ని మిగిల్చాయనడంలో సందేహం లేదు.

# బచ్చన్నపేట నూతన పాలకవర్గానికి సన్మానం

బచ్చన్నపేట, జనవరి 19 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం జే.కవిత అధ్యక్షతన నూతన పాలకమండలి సర్పంచ్ అల్వాల నర్సింగరావు, ఉపసర్పంచ్ బైరి రజిత, వార్డు సభ్యులు ప్రశాంత్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల కొరత కారణంగా రెండు తరగతులు వరండాలో లేదా చెట్ల కింద బోధన చేయడం జరుగుతుందన్నారు. రెండు అదనపు గదులను మంజూరుచేసి ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న కిచెన్‌షెడ్ వంటగదిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, వెంకటేశ్వర్లు, పద్మకుమారి, రమేష్, అంగన్వాడి టీచర్ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.




## అంబులెన్స్‌లో ప్రసవం

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

ప్రసవం నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో ఓ గర్భిణి అంబులెన్స్‌లోనే సాధారణ ప్రసవం జరిగి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. మండలంలోని సరస్వతినగర్‌కు చెందిన బానోతు చందన నిండు గర్భిణిగా ఉండగా ఆదివారం రాత్రి పురుటి నొప్పులు రావడంతో గూడూరుకు చెందిన 108 అంబులెన్స్‌లో ప్రసవం కొరకు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసారు. ఆసుపత్రికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని బ్రాహ్మణపల్లి వద్ద పురుటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది సుప్రియ, రాజ్‌కుమార్‌లు ప్రథమ చికిత్స అందించి సాధారణ ప్రసవం చేసారు. మొదటి కాన్పులోనే సాధారణ ప్రసవం జరిగి మగబిడ్డ జన్మించగా తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

మండలంలోని హనుమాన్‌తండా సమీపంలో ఈనెల 18న జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అదే గ్రామానికి చెందిన భూక్య దూద్య (75) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. గూడూరులో యూరియా ఖరీదు చేసుకున్న దూద్యా హనుమాన్‌తండాకు చెందిన షేక్ నాగులు ఆటోలో ఆ బస్తాలు వేసుకొని ప్రయాణిస్తున్న క్రమంలో ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిందని, ఈ ప్రమాదంలో దూద్యతో పాటు ఈసం పల్లవి, యశ్వర్ధన్‌లకు గాయాలయ్యాయని, వీరిని చికిత్సకై అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ దూద్య మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన నూతన పాలకవర్గం



రఘునాథపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోఉన్న ఆదర్శ పాఠశాలను వెల్ది గ్రామనూతన పాలకవర్గం సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి వార్డుసభ్యులతో కలిసి ఆదర్శపాఠశాల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాలించి విద్యార్థులకు మంచిబోధన భోజనం అందించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని ఉపాధ్యక్షులు సూచించారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండేటట్లు విద్యార్థులను క్రమశిక్షణ కలిగిన విద్యార్థుల తీర్చిదిద్దాలన్నారు. అనంతరం మండలనోడల్ ఆఫీసర్ బాగుందండి నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజ్, వార్డు సభ్యులు రాపాక శ్రీనివాస్, కావటి చందు, జీడికంటి నాగరాజు, సింగపురం అఖిల్, పంచాయతి కార్యదర్శి కవిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఐ ఆక్టివిస్ట్

నర్మెట, జనవరి 19 ప్రభాతవార్త :



నర్మెట్ట మండలంలో గతంలో సేవలందించిన ఎమ్మార్వో రామానుచారి ని ఆర్టిఐ ఆక్టివిస్ట్ మహమ్మద్ తఫ్జీల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటేషన్ నిమిత్తం బచ్చన్నపేటకు వెళ్లి తిరిగి నర్మెట్టకు వచ్చిన నేపథ్యంలో కలవడం జరిగిందన్నారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేసిన అధికారిని కలవడం ఆనందంగా ఉందని ఆర్టిఐ ఆక్టివిస్ట్ మహమ్మద్ తఫ్జీల్ తెలిపారు.




# మోడల్ సోలార్ విలేజ్‌గా 'కాటారం'

-కాటారంలో ముమ్మరంగా సోలార్ సర్వే
-ఉచితంగా సోలార్ యూనిట్ల ఏర్పాటు..!
-రెండు నెలల్లో పనులు పూర్తి..
-రెడ్కో డిఎం మహేందర్ రెడ్డి వెల్లడి...

**కాటారం, జనవరి 19, ప్రభాతవార్త**

సౌర శక్తి వినియోగం ద్వారా గ్రామాలను విద్యుత్ స్వయం సమృద్ధిగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మోడల్ సోలార్ విలేజ్' కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వేగంగా అడుగులు వేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం గ్రామంకు చోటు దక్కించుకుంది. ఈ పథకం ద్వారా గ్రామంలోని ఇళ్లకు, వ్యవసాయ పంపుసెట్లకు ఉచితంగా సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు.

**-700 ఇళ్లకు సోలార్ వెలుగులు..**

కాటారం గ్రామంలోని 700 గృహ విద్యుత్ వినియోగదారుల ప్రతి ఇంటిపై 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ యూనిట్లను అమర్చనున్నారు. దీని వల్ల గృహ అవసరాలకు సరిపడా విద్యుత్ అందడమే కాకుండా, మిగిలిన



విద్యుత్‌ను నెట్ మీటర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. తద్వారా సామాన్య ప్రజలకు అదనపు ఆదాయం లభించనుంది.

**-రైతులకు అండగా 7.5 కిలోవాట్ల యూనిట్లు..**

గ్రామంలోని 228 వ్యవసాయ పంపుసెట్లకు 7.5 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. సాగునీటి అవసరాలకు పోను మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా రైతులు కూడా ఆర్థికంగా లాభపడనున్నారు. ఈ యూనిట్లను తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన అభివృద్ధి సంస్థ (రెడ్కో - టీజీ రెడ్కో) ద్వారా పూర్తిగా ఉచితంగా ఏర్పాటు చేస్తున్నారు.

**-క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన..**

గత వారం రోజులుగా కాటారంలో జరుగుతున్న సర్వేను, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చే రెండు నెలల్లో ఈ పనులన్నీ పూర్తి చేస్తామని వెల్లడించారు. దీనివల్ల కాటారం గ్రామంలో విద్యుత్ అంతరాయం సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని, గృహస్తులకు, రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాటారం విద్యుత్ ఏఈ బి.ఉపేందర్, లైన్ ఇన్స్‌పెక్టర్ ఎం.కిరణ్ కాంత్, రెడ్కో ఫీల్డ్ ఆఫీసర్ దీపక్, ఏజెన్సీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 21 నుండి సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడోత్సవాలు

కోఆర్డినేటర్ సూధం సాంబమూర్తి.

**చిట్యాల, జనవరి 19 ప్రభాతవార్త :**

ఈనెల 21 నుండి చిట్యాల క్లస్టర్ స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సీఎం కప్ కోఆర్డినేటర్ సూధం సాంబమూర్తి తెలిపారు. సీఎం కప్ చిట్యాల క్లస్టర్ గ్రామాలైన చిట్యాల, కైలాపూర్, ఎలేటి రామయ్య పల్లి, చింతకుంట రామయ్యపల్లి, నవాబుపేట గ్రామాలకు చెందిన రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు హాజరుకావాలని కోరారు. మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో జరిగే క్రీడాకారులకు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, యోగా క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో, ఎంఈఓ కోడెపాక రఘుపతి లు కోరారు.

## నేడు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

**భూపాలపల్లి రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్ సేఫ్టీ ఆరైవ్ ఆలివ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డిటివో అడిషనల్ ఎస్పీ పాల్గొని జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు కు రోడ్డు భద్రతపై అవగాహన కీలక సూచనలు విలువైన సందేశాలు అందిస్తారని ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ ్మనరసింహ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని జిల్లా కేంద్రంలోని వాహనాల యజమానులు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## గొర్లవీడు ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ క్రీడలు

**భూపాలపల్లి రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:**



సీఎం కప్ క్రీడల్లో భాగంగా భూపాలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొర్లవీడు యందు గ్రామపంచాయతీ స్థాయి పోటీలను ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి కోటి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ఫిజికల్ డైరెక్టర్ రియాజ్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు సుభాకర్ రెడ్డి, క్రీడాకారులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు అనేవి శరీర దారుడ్యానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి, సోదర భావానికి ఉపయోగపడతాయని తెలిపారు. అదే విధంగా మండల జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు.

## 21న మినీ మేడారం టెండర్లకు ఆహ్వానం

**చిట్యాల, జనవరి 19 ప్రభాతవార్త:**

మండలంలోని వెంచరామి గ్రామ శివారు పూరేడు గుట్ట సమ్మక్క సారలమ్మ జాతరలో వివిధ రకాల దుకాణాలను ఏర్పాటు చేయడానికి 21న టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాయిని స్వామి తెలిపారు. ఈనెల 28 నుండి జరిగే పూరేడు గుట్ట మినీ మేడారం జాతరకు లక్షలాదిగా తరలి రావాలని కోరారు. జాతరలో కొబ్బరికాయలు, కోళ్లు, బెల్లం, ఏకుడువాళాలు , స్వీట్స్ విక్రయించేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు . వ్యాపారస్తులు అధిక సంఖ్యలో హాజరై టెండర్ల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. కమిటీ సభ్యులు కచ్చు రాజేశ్వరి, పొలం తిరుపతి, కళ్ళపెల్లి చిన్న సదయ్య, ఏదుల లక్ష్మీ ్మపతి తదితరులు ఉన్నారు.

### సర్పంచ్‌లు ఐదేళ్లు విజయవంతంగా పనిచేసి

# అభివృద్ధిలో ప్రజల మన్నులు పొందాలి

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
-అభివృద్ధిలో గ్రామాలు రోల్ మోడల్గా నిలవాలి..
-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



సర్పంచులు ఐదేళ్లు విజయవంతంగా పనిచేసి అభివృద్ధిలో ప్రజల మన్నులు పొందాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర బీసీ సంక్షేమ వసతి గృహంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోభూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల సర్పంచులకు5 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5 రోజుల పాటు 19 అంశాలపై పంచాయతి రాజ్ అధికారులు సమగ్రమైన శిక్షణ ఇస్తారని ఒక్క రోజు గైర్హాజరు కాకుండా శిక్షణలో పాల్గొనాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు చాలా కీలకమని సూచించారు. ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గౌరవాన్ని కాపాడుతూ అభివృద్ధిలో ముందంజలో ఉండాలని సూచించారు. మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్మించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మీ ఊరికి మీరే అభివృద్ధి ప్రదాతలని ఎలాంటి వత్తిడిలు, విభేదాలకు తావులేకుండా ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని కాపాడాలని సూచించారు. సర్పంచులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజలు మెచ్చేలా సేవలందించి మన్నులు పొందాలని సూచించారు. గ్రామ సమస్యలు సర్పంచ్ లకే తెలుస్తాయని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ అభివృద్దే మీ ధ్యేయం కావాలని సూచించారు. పదవులు కోసం కాకుండా అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని, ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో పెత్తనం చేయొద్దని, అధికారాన్ని అభివృద్ధి సంక్షేమానికి వినియోగించాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..అభివృద్ధిలో గ్రామాలు రోల్ మోడల్గా నిలవాలని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్ధిలో సర్పంచులు యొక్క బాధ్యత చాలా కీలకమన్నారు. గ్రామాలు అభివృద్ధి ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామాలే పట్టణాలను పట్టుకొమ్మలని తెలిపారు. సర్పంచులు టీం వర్క్ గా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచులే కీలకమని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామసభలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మీ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి సాధించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్షి ్మ, డిపిఓ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి, భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గణపురం, మహదేవపూర్ మండలాల ఎంపీడీవోలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీ వెనుక కరు..

నెక్కొండ, జనవరి 19, ప్రభాతవార్త



మానవత్వం ఖాకీ అంటే కేవలం కఠినత్వం మాత్రమే కాదని, అందులో తండ్రిలాంటి మమకారం కూడా ఉంటుందని నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ మరోసారి నిరూపించారు. క్రైమ్ జరిగితే చట్టబద్ధంగా కఠినంగా వ్యవహరించే ఆయన, అవసరంలో ఉన్నవారికి మాత్రం దైవంలా అండగా నిలుస్తున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోలు గ్రామంలో ఆరు నెలల క్రితం తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ఇద్దరు బాలికల దైన్య స్థితిని తెలుసుకున్న మహేందర్ స్పందించకుండా ఉండలేకపోయారు. తానున్నాను అంటూ ముందుకొచ్చి, ఆ చిన్నారులకు సొంత డబ్బులతో రెండు గదుల ఇల్లు నిర్మించేందుకు స్వయంగా ముగ్గు పోసి పనులకు శ్రీకారం చుట్టారు. అధికార హోదాను మించి, మానవత్వమే తన అసలైన గుర్తింపని మరోసారి చాటుకున్నారు. నెక్కొండ ఎస్సై మహేందర్ చేసిన ఈ సేవ, సమాజానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా ఖాకీకి మరో గొప్ప అర్థాన్ని చేకూర్చింది. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



నల్లబెల్లి, జనవరి 19, ప్రభాతవార్త

ప్రజల మధ్య ఘర్షణ వాతావరణాన్ని ఏర్పాటు చేసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి వాఖ్యలు ఉన్నాయని పేర్కొంటూ బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షులు బానోతు సారంగపాణి పేర్కొంటూ ఆయన ఆధ్వర్యంలో స్థానిక పోలిస్టేషన్‌లో గ్రామీణ సీఐ సాయిరమణకు ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ శతాబ్ధి ఉత్సవాల ముగింపు కార్యక్రమ సభలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడినడ బిఆర్ఎస్ పార్టీపై చేసిన అనుచిత వాఖ్యలతో పాటు బిఆర్ఎస్ పార్టీ గద్దెలను అన్ని ఊర్లలో కూలగొట్టాలని కేసిఆర్ పార్టీని బొంద పెట్టాలని అసహ్యంగా మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి చిల్లర మాటలు మాట్లాడటం శోచనీయమన్నారు. గ్రామాలలో ఉద్రిక్తతత పరిస్థితులు నెలకొని ప్రజల మధ్య ఘర్షణలకు తావిచ్చే విధంగా ముఖ్యమంత్రి ప్రసంగించడం మంచిది కాదన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి ప్రజలను సమన్వయం చేసేవిధంగా ఉండాలి తప్పా ప్రజల మధ్య ఘర్షణలు దాడులు చేసుకునే విధంగా వాఖ్యలు ఉండటం బాదాకరమని వెంటనే ముఖ్యమంత్రిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మండల బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు.

## మంచు కురిసే వేళలో...!

నల్లబెల్లి, జనవరి 19, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా మంచు తీవ్రంగా కురియ డంతో వర్షాన్ని తల పించే విధంగా కనిపించింది. ఈ నేపథ్యంలో తెల్లవారంజాము మూడు గంటల నుంచి ఉదయం 11 గంటలైనా మంచు తెరలు పోకపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మరో పక్క ఉష్ణోగ్రతలు తగ్గుకుంటూ చలి తీవ్రత పెరగడం, మరో పక్క వాహనదాల రాకపోకలకు మంచు పొగ వల్ల రహదారులు సరిగ్గా కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగ మంచుతో ప్రధాన రహదారులు ఇబ్బందికరంగా మారాయి. దీంతో రహదారుల వెంట, మండలంలోని అన్ని గ్రామాలలో మంచు వర్షం రెండు రోజులుగా ఉదయం 11 గంటల వరకు కురుస్తూనే ఉంది. వృద్దులు, చిన్నారులు, ఆరు బయటికి రావాలంటే చలి తీవ్రతకు భయభ్రాంతులకు గురువుతున్నారు.

## బిట్స్ పాఠశాల ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త

మృతుడి కుటుంబానికి బిట్స్ పాఠశాల ఉపాధ్యాయులు అండగా నిలిచారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన మేడి తిరుపతి గౌడ్ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు లక్నెపల్లిలోని బిట్స్ పాఠశాల ఉపాద్యాయులు ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో భరోసా కల్పించారు. తమ వంతు సహాయంగా రూ.55వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించి మనోధైర్యాన్ని కల్పించారు.

## చెన్నారావుపేట పాఠశాలను సందర్శించిన జిల్లా అధికారులు



చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త

మండలంలోని చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలను జిల్లా అధికారులు సోమవారం సందర్శించారు. డీఈవో ఆదేశాల మేరకు అకాడమిక్ అంశాలపై చానల్ బృందం సభ్యులు పాఠశాలకు చేరుకున్నారు. రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే పాఠశాలలో సబ్జెక్టుల వారిగా తరగతి గదులను పరిశీలించారు. అలాగే విద్యార్థుల అకాడమిక్ ప్రమాణాలను ఎఫ్ఏ పత్రాలను, బేస్‌లైన్ టెస్టు ఫలితాలను పరిశీలించారు. వీటితో పాటే మధ్యాహ్న భోజన నిర్వాహణ సంబంధిత వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఛానల్ ఇన్‌స్పెక్షన్ టీమ్ లీడర్ గెజిటెడ్ హెచ్ఎం మహేష్‌నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని రిజిస్టర్లు సక్రమంగా అమలు చేయాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉపాద్యాయులు పనిచేయాలన్నారు. వచ్చే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పాపమ్మ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు ఘన సన్మానం



చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో బదిలీపై వెళుతున్న విద్యుత్ ఉద్యోగులకు సోమవారం ఘనంగా సన్మానించారు. విధి నిర్వాహణలో భాగంగా ఇక్కడ పనిచేసిన ఏఈ జోగానంద్ బదిలీపై వెళుతున్నారు. అలాగే ఫోర్మెన్ సాల్మాన్ లైన్ ఇన్‌స్పెక్టర్ నుండి పదోన్నతి అలాగే రవీందర్, నాగయ్య, కొమ్మాలు, లైన్‌మెన్ నుండి లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. అలాగే వెంకన్న బాబులకు పదోన్నతి లభించింది. ఈ మేరకు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం బదిలీ, పదోన్నతి సన్మాన కార్యక్రమం చేపట్టారు. వారందరికి డీఈ తిరుపతి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు తప్పవన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీధర్, ఇంచార్జి ఏఈలు సంపత్, చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త

సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నందున దీనిపై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్కనే ఎయిర్‌టెల్ ఫైజీ టవర్‌ను ఏర్పాటు చేస్తున్నందున స్థానికులు అప్రమత్తం అయ్యారు. ఈ మేరకు దీనికి వ్యతిరేకంగా కాలం ఫౌండేషన్ గ్రామ యువజన సంఘాలు అప్రమత్తమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. టవర్‌ను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భినీలకు, మహిళలకు రేడియేషన్ సమస్య ఉంటుందని, దీని వెల్ల రానున్న రోజుల్లో ఎన్నో అనర్థాలు వస్తాయన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టవర్ ఏర్పాటును రద్దు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఫౌండేషన్ బాధ్యులు ఎండి.బాషుమియా, పరికి మధూకర్, నరేందర్, సతీష్, రాజు తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలి



నర్మెట, జనవరి 19 ప్రభాతవార్త :

గ్రామాభివృద్ధిలో పార్టీలకతీతంగా అందరూ కలిసి పనిచేయాలని వెల్దండ సర్పంచ్ కంతి అంజనేయులు అన్నారు. మండలంలోని వెల్దండ గ్రామంలో సోమవారం గ్రామ సభను సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంట్ పునరుద్ధరించాలని కోరారు. గ్రామంలో ధర్డ్‌వైరు వేసినట్లు విద్యుత్ రికార్డుల్లో ఉందని కానీ గ్రామంలో దానిని ఏర్పాటు చేయలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీ స్థలాలకు అద్దె చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆంగన్వాడీ భవనానికి, మహిళా భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని మహిళలు కోరారు. అనంతరం సర్పంచ్ అంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతానికి గ్రామపంచాయతీ నిధులు లేకున్నా స్వంతంగా ఖర్చుపెట్టి పారిశుద్ధ్య, వీధిలైట్ల పనులు చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా అందరూ కలిసి అభివృద్ధి పనులు చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుస్సి లతా కర్ణాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు చెవుల ఓజాలు, కల్యాణం ఉప్పలమ్మ, మార్క మహేష్, గూటం చంద్రయ్య, కల్యాణం విజయ, బొల్లం అవినాష్, గూటం విష్ణు, గొల్కొండ రేణుక, పంచాయతీ కార్యదర్శి గణేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొబైల్ సిగ్నల్ సమస్య తీర్చుటకై వినతి



తరిగొప్పుల, జనవరి 19 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని జాల్‌బాయితండా, కొత్త తండా, మాన్సింగ్ తండా, బొత్తల పర్రె, భోజ్యతండా గ్రామాలలో చరవాణి నెట్వర్క్‌కు సంబందించిన సిగ్నల్‌లు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య దృష్టిలో పెట్టుకొని టవర్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ జాల్బాయ్‌తండా గ్రామ సర్పంచ్ సభవాత్ అల్పతి నాయక్ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అల్పతి మాట్లాడుతూ మొబైల్ సిగ్నల్ సమస్య వలన ప్రజలకు, యువకులకు, ముఖ్య సమాచారాలు అందడం లేదని, ముఖ్యంగా చదువుకునే విద్యార్థులకు చదువుపరమైన సమస్యలు ఏర్పడుతున్నాయని, ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# మేడారం మహా జాతరలో తప్పిపోతారనే భయం లేదిక

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణా కుంభమేళాగా పేరుపొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణా సర్కార్ శతవిధాలా ప్రయత్నం చేస్తుంది. మంత్రి సీతక్క మేడారం మహా జాతర బాధ్యతను భుజాల మీద వేసుకుని మరీ పని చేస్తున్నారు. ఈసారి మేడారం జాతరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని భావిస్తున్నారు. దీంతో మేడారం జాతర సకల హంగులతో కొత్త రూపు సంతరించుకోబోతుంది. మేడారం మహా జాతరకు కమాండ్ కంట్రోల్ రూమ్జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టి ఫీషియల్ ఇంటిలిజెన్స్ (తి।) ఆధారిత వ్యవస్థలను ఉపయోగిస్తు న్నారు. ఇక తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి, జాతరలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. టీజీ క్వెస్ట్ అత్యాధునిక డ్రోన్ వ్యవమ్దేడారం 2.0ఖిలో భాగంగా మేడారం జాతరలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎవరూ తప్పిపోకుండా ప్రజలందరికీ సురక్షిత జాతర అనుభవం కలిగించేలా జాతర భద్రతను పర్యవేక్షించేందుకు ఖిటీజీక్వెస్ట్ఖి అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ వ్యవస్థ ద్వారా 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీ రోడ్లపై ఈ డ్రోన్లు నిరంతరం



నిఘా ఉంటాయి.13 వేల మంది పోలీస్ సిబ్బంది సాంకేతిక నిఘాలో విధులుఅవి మాత్రమే కాకుండా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్ టిల్ట్‌జూమ్ కెమెరాలు ఎత్తు నుంచి రద్దీని విశ్లేషిస్తాయి. తొక్కిసలాట జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ టెక్నాలజీ సర్వైలెన్స్ లో విధులు నిర్వహించనున్నారు. మేడారం జాతరలో చాలా పెద్ద సంఖ్యలో జనాలు వస్తారు కాబట్టి ఎక్కువ శాతం తప్పిపోయే అవకాశం ఉంటుంది. జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్దాదాపు ఈసారి మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న క్రమంలో జాతరకు వచ్చే భక్తులు ఎవరూ తప్పిపోకుండా చర్యలను చేపడుతున్నారు. గత జాతరలో దాదాపు 30 వేల మంది వరకు తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఖిజియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ఖి వ్యవస్థను తీసుకు వస్తున్నారు. వొడాఫోన్ఐడియా సహకారంతో ఈ విధానం అందుబాటులో ఉంటుంది. క్యూఆర్ కోడ్ గల జియో ట్యాగ్‌లతో తప్పి పోకుండా చర్యలు పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడతారు. దీంతో వారు ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్‌ను స్కాన్ చేయటం ద్వారా వారి పూర్తి వివరాలు తెలుస్తాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలుతెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. జాతరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు పనిచేస్తున్నాయి. పాత నేరస్థుల గుర్తింపునకు ఆసుపత్రి ప్రాంగణాలు, పార్కింగ్ స్థలాల వద్ద ఖిఫేస్ రికగ్నిషన్ఖి సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు.

# ములుగు వార్త

## వడ్డీ రహిత రుణాలు, చీరల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు, మహిళల ఆర్థికాభి వృద్ధి కోసం స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రత్యేక పథకాల ద్వారా సహకారం అందిస్తున్నట్లు. ఈ క్రమంలో వడ్డీ రహిత రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సోమవారం, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా, బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సూచన. సహాయక సంఘాల సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలి. పంపిణీ సమయంలో రద్దీ సమస్యలు రావద్దు.విద్యుత్, అటెండెన్స్ సమస్యలు లేకుండా పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు, అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల కోసం క్యాబినెట్ ఏమీ నిర్ణయాలు తీసుకుంది

### గోండ్వాన దండాకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం పర్యటనలో భాగంగా మేడారం వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసీ సమస్యల పై ఆదివాసి సంఘాల ప్రతినిధులకు సమయం ఇవ్వక పోవడం దురదృష్టకరమని గోండ్వాన దండాకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్ పత్రికా ప్రకటనలో అన్నారు.గిరిజనుల కోసం క్యాబినెట్ ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నదో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి పర్యటన ఎవరికి ఉపయోగంగా లేదన్నారు. మేడారంలో ఆదివారం,సోమవారం ముఖ్యమంత్రి పర్యటన, క్యాబినెట్ మీటింగ్ వల్ల గిరిజనులకు ఒరిగింది ఏమిలేదని గోండ్వాన దండాకారణ్య పార్టీ నాయకులు గుండు శరత్ అన్నారు.సోమవారం మేడారం సమ్మక పగిద్ద రాజు, సారలమ్మ ,గోవిందరాజు లను దర్శించుకున్న గుండు



శరత్ మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి వ్యక్తి గత పర్యటనగా కార్యక్రమం జరిగింది తప్ప ఆదివాసీ సంఘాలతో కనీసం మాట్లాడితే బాగుంనేది అన్నారు. మంత్రి సీతక్క దీనికి బాధ్యత వహించాలన్నారు. క్యాబినెట్ హైదరాబాద్ లో జరిగిన, మేడారం లో జరిగిన ఒకటే అని దానివల్ల గిరిజనులకు ప్రయోజనం లేదన్నారు. ఈసమావేశం లో జీడీపి నాయకులు వజ్జా జ్యోతి బసు, జి. వినోద్, పాయం అఖిల్, ఎనిక శివ పాల్గొన్నారు...

## ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ జె మోహన్ నాయక్‌కి ఘన సన్మానం

### తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సోసియేషన్ ములుగు జిల్లా పక్షాన సన్మానం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం టెంపుల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ జె.మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణ పనులను సకాలంలో విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మేడారంలో పనుల ప్రగతి పై ఇ రివ్యూ చేశారు. ఇలాంటి చారిత్రక ఘట్టంలో రహదారులు మరియు భవనాలు శాఖ ఇంజనీర్ లు బృహత్తర బాధ్యతలు నిర్వహించడం అనుకున్న సమయంలో పూర్తి చేయడం ఆర్ అండ్ బి శాఖ కు గర్వకారణం అవుతుందని రాష్ట్ర నలుమూలల నుండి మేడారం విచ్చేసిన ఆర్ అండ్ బి ఇంజనీర్ లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, కిరణ్ కుమార్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రహీం,రాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.మేడారం గద్దెల పునర్నిర్మాణం కోసం పని చేసిన ఇంజనీర్స్ రాఘవ రెడ్డి ఎస్ ఈ, సురేష్ బాబు ఈ ఈ, బి శ్యాంసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ములుగు జిల్లా, రాజు పడియా డి ఈ ఈ, ఎ ఈ ఈ లు నాగరాజు, రత్న శేఖర్, రాకేష్ సాయి తేజ అవినాష్ వెంకటేష్ లను ఘనంగా సన్మానించారు. మేడారం జాతర పూర్తయ్యే వరకు ఇలాంటి ఆటంకాలు జరగకుండా అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని మోహన్ నాయక్ అధికారులకు సూచించారు

## మార్కెట్లో విచ్చలవిడిగా క్యాంప ఎక్స్ పైర్ స్టాక్

### జాతర అదనుగా గడువు తీరిన శీతలపానీలను విక్రయిస్తున్న వ్యాపారులు

### పలుమార్లు దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోని అధికారులు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న క్యాంప డిస్ట్రిబ్యూటర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మేడారం జాతర అదనుగా గడువు తీరిన శీతల పానీయాలను విక్రయిస్తూ వ్యాపారులు క్యాష్ చేసుకుంటున్నారు. ధనార్జనే లక్ష్యంగా భక్తుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో పలు శీతల పానియాల విక్రయదారుల వద్ద క్యాంప కంపెనీ గడువు తీరిన శీతల పానీయాలు విచ్చలవిడిగా మార్కెట్లో లభిస్తున్నాయి. వీటిపై వ్యాపారులను కొందరు ప్రశ్నిస్తే తమకేమీ తెలియదని డిస్ట్రిబ్యూటర్ కు మాత్రమే తెలుసని దాట వేస్తున్నారు. ఈ విషయంపై ఫుడ్ ఇన్స్పెక్టర్కు పలుమార్లు దృష్టికి తీసుకు పోయిన ఉదాసీనంగా వ్యవహరిస్తూ అంటి పట్టనట్టుగా ఉంటున్నారు.




రెండు జిల్లాలు చూసుకోవాలి ఎక్కడని పోవాలని ఉల్టా మాట్లాడుతున్నారు. మండల వ్యాప్తంగా ప్రజలు శీతాకాలం జలుబు దగ్గుతూ బాధలు పడుతుంటే ఇది చాలదన్నట్టు గడువు తీరిన శీతల పానీయాలు ప్రజల ప్రాణాల మీదకు తేస్తున్నాయి. వ్యాపారమే లక్ష్యంగా ప్రజల ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నగదు చేసుకోవడమే పరమావధిగా గడువు తీరిన క్యాంపసి తల పానీయాలను విక్రయించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర మత్తు వదిలి మార్కెట్లో ఇచ్చిన విడిగా లభిస్తున్న గడువు తీరిన శీతల పానీయాలను పట్టుకొని సదరు వ్యాపారులను శిక్షించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని మొరపెట్టు కుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందిస్తారన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. లేని ఎడల ప్రజలను సమీకరించి వ్యవహారాన్ని వివరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజాసంఘాల సభ్యులు అంటున్నారు.

## రామప్పను దర్శించుకున్న సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ప్రపంచ వారసత్వ కలిగిన పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని సీఎం అధికారిక కార్యక్రమాల వ్యాఖ్యాత దక్షిణమూర్తి కుటుంబ సభ్యులతో సహా సోమవారం దర్శించుకున్నారు. ఆది, సోమవారాల్లో మేడారంలో సీఎం కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయం పూజారి కోమల్ల హరీష్ శర్మ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి శేష వస్త్రాలతో దక్షిణామూర్తిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ గిరిబాబు, జిపిఓ సూరయ్య, రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు భేతి సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్



**అడ్డగూడూరు, జనవరి 18 ప్రభాతవార్త:**
వార్త జాతీయ దినపత్రిక ముద్రించిన యాదాద్రి జిల్లా 2026 క్యాలెండరును సోమవారం స్థానిక రిపోర్టర్ తలపాక మహేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు ఆవిష్కరించారు. ఆర్ఐ, ధరణి ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్**

**భువనగిరి రూరల్ జనవరి 19 ప్రభాతవార్త:**



స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ అన్నారు.జిల్లా పరిధిలోని మునిసిపాలిటీలకు సంబంధించిన బిజెపి నాయకులతో సోమవారం స్థానిక వివేరా హోటల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్,జిల్లా ఇన్చార్జ్ శ్రీ వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ పురపాలక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సంసద్ కేలో ఇండియా టీ షర్టు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, పడాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదూరి అచ్చయ్య చంద మహేందర్, సీనియర్ నాయకులు నల్ల నర్సింగ్ రావు , విజయ భాస్కర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, రంగారెడ్డి, పంచద్దుల బలరాం, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, దయ్యాల కుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## పోచంపల్లి టై అండ్ డై నూతన అధ్యక్షులుగా కర్నాటి బాలరాజ్ ప్రధాన కార్యదర్శిగా ఈపూరి ముత్యాలు

**భూదాన్ పోచంపల్లి,జనవరి19 ,ప్రభాతవార్త:**
పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం నూతన అధ్యక్షులుగా కర్నాటి బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఈపూరి ముత్యాలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అనంతరం నూతన అధ్యక్షులు కర్నాటి బాలరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బాంధవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.





## నేడు జిల్లాలో పర్యటించనున్నమంత్రి కోమటి వెంకటరెడ్డి

**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి వెంకటరెడ్డి , ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు సంయుక్తంగా ఆలేరు నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేయనున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు , స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ చేపట్టనున్నారు.పర్యటనలో భాగంగా ఉదయం 9:30 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అనంతరం 10:30 గంటలకు యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో రెండు నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభించి, కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.ఉదయం 11:30 గంటలకు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తారు. తదుపరి మధ్యాహ్నం 12:30 గంటలకు ఆలేరు మున్సిపాలిటీలో కూడా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయనున్నారు.పర్యటనలో చివరి కార్యక్రమంగా మధ్యాహ్నం 1:30 గంటలకు మూటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి కోమటి వెంకటరెడ్డి ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## ఐద్వా జాతీయ మహాసభను విజయవంతం చేయాలి



**భువనగిరి రూరల్ జనవరి 19 ప్రభాతవార్త**
:హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభలో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో నిర్వహించిన ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఈనెల 25న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మహిళలతో కలిసి " పోస్టర్ " ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ బిజెపి పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక మాధ్యమాలే కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో విఫలమయ్యాయని ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్రమైన ఆందోళనకర విషయని వ్యాఖ్యానించారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇవన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమేనని తెలిపారు. కానీ కేంద్రంలోని బిజెపి నేటికీ 33!! మహిళా రిజర్వేషన్ చట్టం అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం భవిష్యత్ ఉద్యమాల కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభల సందర్భంగా 25న జరగనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని నాగమణి కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బొల్లేపల్లి లీల, ఎదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత, యండి. నజీమా, బొల్లేపల్లి శ్రీలత, నారగోని సంజన, దేవరపల్లి లక్ష్మి , వంజరి వనజ , కొత్తపల్లి అనిత , గోగు నాగలక్ష్మి , నారగోని తులసమ్మ , కడమంచి లక్ష్మి ,మానుపాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19, ప్రభాత వార్త:**
మున్సిపల్ కేంద్రంలోని కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి వస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.ప్రతి రోజు ఇన్ పేషెంట్ , ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు చెకప్ కు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకొని గర్భిణీ స్త్రీ తో కలెక్టర్ స్వయంగా ఫోన్ లో మాట్లాడి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి డబ్బును వృథా ఖర్చు చేయరాదన్నారు.



ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీ వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

**భూదాన్ పోచంపల్లి,జనవరి19,ప్రభాతవార్త:**
తెలంగాణలో పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు, సోమవారం రోజున పోచంపల్లి చేనేత టైం సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో 48వ వార్షికోత్సవ మహాసభ కార్యక్రమ ఘనంగా నిర్వహించారు, అనంతరం చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఆధారపడిన వృత్తి చేనేత, ప్రపంచ స్థాయిలో పోచంపల్లి యొక్క వస్త్రాలను విస్తృతం చేయాలని చేనేత సమస్యలను కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వంగానీ పట్టించుకోవడంలేదని పద్మశాలీలు రాజకీయంగా ఎదుగుతే మన సమస్యలు మనమే పరిష్కరించుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలిండియా ఐన్లు బోర్డు మాజీ డైరెక్టర్ కర్నాటి ధనంజయ, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పోచంపల్లి ప్రథమ మండల అధ్యక్షులు బడుగు దానయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మార్కండేశ్వర స్వామి చైర్మన్ సీత సత్యనారాయణ, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ హౌస్ మాజీ డైరెక్టర్ భారత వాసుదేవ్, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ భారత వాసుదేవ్, టై అండ్ డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజ్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, ఏ కే ఎల్ బి మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుండు శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు, ముస్కూరి నరసింహ, కుడికాల రామ్ నరసింహ, ఈపూరి ముత్యాలు, గంజి బాలరాజు,వనం దశరథ, సీత సుధాకర్, మంగళపల్లి రమేష్, భారత రఘు, వనం శంకర్,సీత భవాని శంకర్, కడవేరు సత్యనారాయణ, కందగట్ల శంకర్, రచ్చ భాస్కర్, సీత కృష్ణ, నామాల శ్రీనివాస్, వేముల నరసింహ, కలవేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పనిచేసే ప్రదేశాల్లో మహిళల భద్రతకు

# పోష్ యాక్ట్-2013ను కచ్చితంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త : 19 జనవరి 2026




వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్-2013 (కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం) పై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోష్ యాక్ట్-2013కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మహిళలకు సురక్షి తమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి శాఖాధిపతి, కార్యాలయ అధికారి పై ఉందని పేర్కొన్నారు. పోష్ యాక్ట్-2013 ప్రకారం 10 మంది కంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేసే ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని, అందులో 50 శాతం మహిళల భాగస్వామ్యం ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమిటీలో మహిళా అధ్యక్షురాలు ఉండాలని, బయటి నిపుణుడిని కూడా సభ్యుడిగా నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని గోప్యతతో, నిష్పక్షపాతంగా, వేగంగా విచారణ చేసి పరిష్కరించాలని సూచించారు. పోష్ యాక్ట్‌పై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండేలా తరచూ శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోస్టర్లు, కరపత్రాలు కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించడమే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్డీఓ లు సుమారు, ఉమారాణి జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బర్త్ డే రోజున పాఠశాల విద్యార్థులకు సహాయం

వరంగల్ సిటి జనవరి19 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు చెందిన విద్యార్థి జన్ను బాశ్విక్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం స్టేషనరీ సామాగ్రి, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యా యులు భద్రు నాయక్ మాట్లాడుతూ బాశ్విక్ పుట్టినరోజు సందర్భంగా అనవసర ఖర్చులు చేయకుండా పేద విద్యార్థులకు సహాయం చేసిన ఆయన తల్లిదండ్రులు జన్ను సరిత మధుకర్ లను అభినందించారు. అలాగే ఎవరైన బర్త్ డే, ఇతర సెలబ్రేషన్స్ పేరుతో అనవసరం ఖర్చులకు పోకుండా వీలైతే పేద వారికి సహాయం చేసే గుణం చిన్న వయస్సు నుండి పిల్లలకు అలవాటు చేయాలని కోరారు. దీనితో సమాజ శ్రేయస్సు కోరుకునే వ్యక్తులు గా, సమాజం లో మంచి నడవడిక తో కూడిన సంస్కారవంతులు గా వ్యక్తులు తయారు అవుతారని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ, సుధా, ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ స్థానిక నాయకులు ఈర్ల రాజు, బొల్లే సాంబయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## వంచనగిరి ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు ఆహ్వానం

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని (వరంగల్) వంచనగిరి ఆదర్శ పాఠశాల అడ్మిషన్ల కొరకు ఆహ్వానం పలుకుతుంది. పాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను6 తరగతి నుండి 10 తరగతి వరకు అడ్మిషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఖికళాశాల ప్రిన్సిపల్ బయ్య సునీతఖి అన్నారు . ఈనెల 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్ లోఅప్లై చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 19న ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష వ్రాయాలన్నారు. ఇంకేమైనా వివరాలు కావలసినచో పాఠశాలను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించండి

### వీబీ జీ రామ్ జీ స్కీము వెనక్కి తీసుకోవాలి

### సిఐటియు ఆలిండియా కోశాధికారి సాయిబాబు

వరంగల్ సిటి జనవరి19 ప్రభాతవార్త



స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక కర్షక ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని పోచమ్మ మైదాన్ లో ఎండి బషీర్ అహ్మద్, ఎం చుక్కయ్య, జి. రాములు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు ముఖ్య సాయిబాబు మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు. దీంతో దేశంలో ఉన్న 50 కోట్ల మంది శ్రామికులు శ్రమ దోపిడి గురవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2005లో యూపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదల కోసం ఉపాధి పనిని 20 సంవత్సరాలుగా అమలు చేస్తుంటే, దానిని రద్దుచేసి వి బి జీ రామ్ జి స్కీమును తీసుకురావడం ద్వారా పేదలకు ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర ను వెనక్కి తీసుకోవాలని సాయిబాబా డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈసంపల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కార్యదర్శి భూక్య సమ్మయ లు మాట్లాడారు. మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై



ఫిబ్రవరి 12వ తేదిన విబిజీ రామ్ జీ స్కీంని వెనక్కి తీసుకోవాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాల్ని రద్దు చేయాలని, అంగన్వాడి, ఆశా, ఇతర కార్మికుల కు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సమ్మెకు పిలుపునిచ్చాయి. వరంగల్ జిల్లాలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో కార్మిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## గంగాదేవి పల్లెలో వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలం లోని జాతీయ ఆదర్శ గ్రామమైన గంగాదేవి పల్లిలో నూతన సర్పంచుల శిక్షణా శిబిరంలో జిల్లా అధికారులు "సీఈవో" చేతుల మీదుగా వార్త్తినపత్రిక క్యాలెండర్ను గీసుగొండ మండల రిపోర్టర్ ఆకారపు కృష్ణస్వామి ఆధ్వర్యంలో సోమవారము 19 జనవరి 26న ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారులు సీఈఓ రామ్ రెడ్డి ప్రసంగిస్తూ పత్రిక యొక్క ప్రాముఖ్యతను వివరించారు . అదేవిధంగా పత్రికా విలేకరులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యవర్తిత్వం వహిస్తూ ప్రజల సమస్యలను వెలికితీస్తూ వాటికి పరిష్కారానికి కృషి చేయడం వీరు కర్తవ్యం గా భావిస్తారన్నారు. ఎంపీ ఓలు మాట్లాడుతూ పాటకులకు ఉపయోగపడే విధంగా సమాచారంతో పాటు, సమాజ హితాన్ని కోరే వార్తా దినపత్రికను ఆవిష్కరించడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ ఆవిష్కరణలో జిల్లా అధికారులు సీఈవో ,,,మండల అధికారులు ఎంపీడీవో, ఎంపీవోలు ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమోళి , శిక్షణా శిబిరానికి విచ్చేసిన నూతన సర్పంచులు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## ప్రజల వినతులకు వేగంగా పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త :19 జనవరి 2026



జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీడబ్ల్యూఓ రాజమణి, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈరోజు మొత్తం 71 వినతులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 26, జీడబ్ల్యుఎంసీకి సంబంధించినవి 18, ఇతర శాఖలకు సంబంధించినవి 27 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తుదారులతో నేరుగా సంప్రదించి, సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, వివిధ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వినతులను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు ప్రజావాణి పోర్టల్‌లో అప్లోడ్ అవుతున్నాయని, పరిష్కరించిన దరఖాస్తులను కూడా తప్పనిసరిగా పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేనిచో సమస్య పరిష్కారమైనప్పటికీ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్నట్లు చూపబడతాయని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీబీసీడీఓ పుష్పలత, డీసీఓ నీరజ, ల్యాండ్ సర్వే ఏడి శ్రీనివాస్, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆంగ్లబోధన పద్ధతుల పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయుడు

**జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :**

ఈనెల17వ తేదీన ఎస్‌సిఇఆర్‌టి హైదరాబాదులో జరిగిన సమృద్ధి స్కీం రాష్ట్రస్థాయి ఆంగ్ల పెడగాగి పోటీలలో రాష్ట్రంలో టాపర్‌గా జనగామ జిల్లాకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఎర్రగొల్లపహాడ్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. వెంకటేశ్వర్లు టాపర్‌గా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జనగామ జిల్లా జడ్పీహెచ్ఎస్ ఎర్రగొల్లపహాడ్ ప్రధానోపాధ్యాయుడు ఈనెల 17న ఎస్సీ ఈఆర్టీ హైదరాబాదులో జరిగిన ఆంగ్ల బోధన పద్ధతుల విభాగంలో పాల్గొని ఆ విభాగంలో టాపర్‌గా నిలబడమే కాకుండా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఈ



పోటీలలో రాష్ట్రం నుండి అన్ని జిల్లాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనగా ముగ్గురు మాత్రమే జాతీయస్థాయికి ఎంపికైనారు. ఈ ముగ్గురిలో ఒకరు మన జనగామ జిల్లా ఎర్రగొల్లపహాడ్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. వెంకటేశ్వర్లు నిలిచారు. వీరు ఈనెల 26న ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో



పాల్గొంటారు. కాగా, తమ ప్రధానోపాధ్యాయుడు జాతీయస్థాయికి ఎంపికైనందున పాఠశాల ఉపాధ్యాయబృందం హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.హరిలాల్, వాణి శ్రీ, సత్తిరెడ్డి, సత్తయ్య, రామ్ మోహన్, జంపయ్య, నరేందర్‌రెడ్డి, సుధీర్ బాబు, డాక్టర్ భాస్కర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పనిచేయాలి

## పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ శృతిఓజా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామాలలో అన్నిరకాలుగా అభివృద్ధి జరగాలంటే సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పనిచేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ శృతిఓజా అన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకి గ్రామ పంచాయతీ పాలన, విధులు, అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపైన జిల్లాకేంద్రంలోని సిజెబిటిలో ఐదురోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శృతి ఓజా, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జడ్పీ సీఈఓ మాధురి, ఇంచార్జి డీపీవో వసంత ప్రారంభించారు. మొదటివిడతలో భాగంగా పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాలకు సంబంధించిన సర్పంచ్‌ల పరిచయ కార్యక్రమం జరిగిన అనంతరం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ శృతిఓజా మాట్లాడుతూ సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమం పల్లెల్లో సుపరిపాలనకు బాటలు వేయనుందన్నారు. గ్రామాలలో అన్నిరకాలుగా అభివృద్ధి జరగాలంటే బాధ్యతాయుతంగా సర్పంచ్‌లు పనిచేయాలన్నారు. సర్పంచ్‌లు బాగాపని చేస్తేనే



రాష్ట్రస్థాయిలో వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు. పంచాయతీరాజ్ చట్టంలో సర్పంచ్‌లకు పొందుపరిచిన అధికారాలు, విధులు తదితర అంశాలను శిక్షణలో భాగంగా క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, తాగునీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్‌లు చురుకుగా పనిచేయాలిసిన అవసరం ఉంటుందన్నారు. ప్రతీగ్రామం శుభ్రంగా, పచ్చదనంతో ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్‌లది ప్రధాన పాత్ర ఉందన్నారు. పంచాయతీరాజ్ చట్టంలోని గ్రామపాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి, విపత్తుల సమయంలో సర్పంచ్‌ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీరాజ్ చట్టంలోని ప్రతీఅంశాన్ని సర్పంచ్‌లు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచ్‌లు కృషి



చేయాలన్నారు. మానవత్వ కోణంలో పని చేయాలని సూచిస్తు డిజిటల్ గవర్నెన్స్‌కి దోహద పడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాలపైన కూడా సర్పంచ్‌లకు అవగాహన ఉండాలన్నారు. చివరగా సర్పంచ్‌లకి ట్రైనింగ్‌కిట్స్‌ని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు అధికప్రాధాన్యత

**జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :**

ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని జిల్లాకేంద్రంలోని ఓంసాయి గార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ కోటి మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనగామ మున్సిపాలిటీ పరిధిలోగల 354సంఘాలకు గాను ఒక కోటి 3లక్షల రూపాయల వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందిస్తుదన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు అనుసంధానం, స్వయంఉపాధి యూనిట్లు, ఇన్సూరెన్స్, ఉచిత బస్ ప్రయాణం, వనిత టీస్టాల్, సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటుకి సహకారం అందిస్తుందన్నారు. 18సంవత్సరాలు వచ్చిన





ప్రతీఒక్క మహిళ అలాగే దివ్యంగులు కూడా మహిళా సంఘంలో సభ్యత్వం తీసుకునేందుకు ప్రభుత్వం నవరణ చేసిందన్నారు. ప్రమాద బీమా, రుణబీమా వల్ల మహిళాసంఘ సభ్యులకు భద్రత కలుగుతుందని, జిల్లాలో ప్రమాదబీమా, లోన్ బీమా ద్వారా 30నుంచి 40లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చిందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతీఒక్కరి కుటుంబ సంక్షేమంకోసం ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. విద్యమీద మహిళలు దృష్టిపెట్టి వారి పిల్లలను మంచిగా చదివించాలన్నారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రస్థాయిలో జిల్లా మూడవ ర్యాంక్ సాధించిందని, అందులో ఆడపిల్లలే ముందంజలో ఉన్నారన్నారు. అలాగే పట్టణ ప్రజలు పారిశుధ్య నిర్వహణలో తమవంతు సహకారం అందించాలన్నారు.

**-రుణాలు చెల్లించడంలో మహిళలు ముందంజ..: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

రుణాలు తీసుకోవడం లో.. ఆ రుణాలు తిరిగి చెల్లించడంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులు మనజిల్లాలో ముందంజలో ఉన్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా కలెక్టర్ కృషితో బతుకమ్మ కుంట అభివృద్ధి జరిగి ప్రజల అందుబాటులోకి వచ్చిందన్నారు. మహిళలు తమ ఇంటిని శుభ్రంగా పెట్టుకున్నట్టే చుట్టుపరిసరాలు కూడా శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. చెత్తను సరైన చోట వేయడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపీరాం, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీచైర్మన్ శివరాజ్‌యాదవ్, పట్టణ స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ప్రజావాణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :**



ప్రజావాణిలో సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు వెంటనే పరిష్కారం జరగాలని జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన 20దరఖాస్తులను అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈసందర్భంగా అధికారులనుద్దేశించి అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్యల వినతులను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి సంబంధిత దరఖాస్తుదారుడికి సమాచారం అందించాలని తెలియచేశారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపీరాం, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట తహసిల్దార్‌గా హుస్సేన్

**బచ్చన్నపేట, జనవరి 19 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట నూతన తహసీల్దార్‌గా హుస్సేన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసీల్దార్ రామానుజాచారి బదిలీపై నర్మెటకు వెళ్లారు. జనగామ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు విధులు నిర్వహించిన హుస్సేన్ బదిలీపై వచ్చి బచ్చన్నపేట తహసీల్దారు బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తహసీల్దార్ హుస్సేన్ మాట్లాడుతూ భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాలకోసం వచ్చేవారు నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు. రైతులు తమ సంబంధించిన భూమి సమస్యల నేరుగా తహసీల్దారునే కలవాలన్నారు.

## హెవీ వెహికల్స్‌డ్రైవర్లకు రోడ్డుభద్రతపై అవగాహన



**జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలోభాగంగా సోమవారం హెవీ వెహికల్స్ డ్రైవర్లకు రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు మాట్లాడుతూ పరిమితికి మించి బరువులు రవాణ చేయకూడదని, మద్యంసేవించి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి వేగంతో వెళ్లకూడదని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎమ్‌విఐ మహేష్ గౌడ్, కార్యాలయ సిబ్బంది, హెవీ వెహికల్స్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## 108వాహనంలో బాబుకు జన్మనిచ్చిన తల్లి

**బచ్చన్నపేట/నర్మెట, జనవరి 19 ప్రభాతవార్త :**



108 వాహనంలో బాబుకు జన్మనిచ్చిన సంఘటన బచ్చన్నపేట మండలం గంగాపురం వద్ద నెలకొంది. బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రసూల్ బి కి పురిటి నొప్పులు రావడంతో బచ్చన్నపేట 108వాహనం అందుబాటులో లేనందున నర్మెట 108వాహనానికి సమాచారం అందించగా స్పందించిన నర్మెట 108 వాహనం నాగిరెడ్డిపల్లి కి చేరుకొని 108వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని గంగాపురం వద్ద వాహనంలో బాబుకు జన్మనిచ్చింది. బాబుతల్లి క్షేమంగా ఉన్నట్లు 108 ఈఎంటి రాజు, పైలెట్ రఘు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు బాషమార్చుకోండి

నర్సంపేట,జనవరి 19, ప్రభాతవార్త

కాంగ్రెస్ నాయకులు తమ బాష మార్చుకోవాలని నర్సంపేట అభివృద్ధి ప్రదాత, తెలంగాణ ఉద్యమనేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదని నర్సంపేట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, రూరల్ మండల అద్యక్షులు నామాల సత్యనారాయణలు అన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..మాజీ శాసనసభ్యులు పెద్ది ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా నర్సంపేట మున్సిపాలిటీలో జరుగుతున్నటువంటి దోపిడీని , మట్టి దందాను ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించిన విషయాన్ని ప్రజల పక్షాన పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని ఆధారాలతో కూడిన వివరాలతో ప్రశ్నించారు. దానికి ప్రజలకు సమాధానం చెప్పవలసిన దొంతి మాధవ రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే గత రెండు సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకుని ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన దొంతి మాధవరెడ్డి ప్రజల యొక్క ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత మీకు లేదా అధికారులు చట్టాలకు లోబడి పని చేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా వీటి మీద ప్రశ్నిస్తే కింది నాయకులతో స్థాయిలేని వారితోటి నీచంగా అసభ్యంగా సభ్య సమాజం సిగ్గుపడే విధంగా మహిళల ముందు అగౌరవంగా మాట్లాడించడం ఇదేనా మీరు నర్సంపేట ప్రజలకు నేర్పుతున్న సంస్కృతి భాష విధానం మీరే గనుక మట్టి దందాకు మైనింగ్ దందాకు దోపిడికి పాల్పడకపోతే ఎందుకు సమాధానం చెప్పడం లేదన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మీరు ఓడిపోతారని ఒక భయంతో మీరు ఎలక్షన్స్‌లలో గొడవలను అల్లర్లను సృష్టించడానికి రెచ్చగొట్టే విధంగా మాట్లాడి ఎన్నికలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారన్నారు. అభివృద్ధి చేయడం చేతకాక ,తెచ్చిన నిధులను రద్దుచేసి నాణ్యతలేని పనులతో కాంట్రాక్టులు పనులు చేస్తున్న మాధవ రెడ్డి, మేము కూడా మీ నాయకుల వలే అసభ్యంగా మాట్లాడాగలం కానీ మాకు మా నాయకుడు నేర్పిన సంస్కారం ఉందన్నారు. మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో నంబర్ వాన్‌గా



తీర్చిదిద్దారన్నారు. అలాంటి గౌరవంగా ఉండేటటువంటి వ్యక్తి పట్ల చిల్లర భాష అసభ్య మాటలు మాట్లాడుతున్న నాయకులారా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. మీరు మీ స్థాయి మీ ప్రవర్తన ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మీకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం గ్యారంటీ అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చిల్లర మాటలు, కారు కూతలు ఆపకపోతే ప్రజాక్షేత్రంలో మీకు తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ జెడ్పిటిసి, మాజీ కౌన్సిలర్స్, పట్టణ ఉపాధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పట్టణ యూత్ అధ్యక్షులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరం

దుగ్గొండి, జనవరి 19,ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరం లాంటిదని స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ అన్నారు. మండలంలోని తొగర్రామయ్యపల్లి గ్రామంలో సోమవారం ఆర్‌సిపి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతీ కూలికి పనులు కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె వైష్ణవిశ్యామ్, ఏపీవో శ్రీనివాస్, సీఏ సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జన్ను నర్సయ్య, ఉపాధి కూలీలు పల్లె రమేష్, మాడిశెట్టి రవి, పొగాకు రంజిత్, కోటగిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, జనవరి 19, ప్రభాతవార్త



మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన పల్లకొండ ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం మృతుడి ప్రార్థివ దేహానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో స్థానిక సర్పంచ్ అల్లాటి ప్రభు, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాషాయజెండా ఎగురవేయాలి

**-డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి**

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధంగా ఉండి మున్సిపాలిటీ పైన కాషాయ జండా ఎగిరే విధంగా కృషి చేయాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ రానున్న నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 30 వార్డులలో అభ్యర్థులుగా నిలబడి మున్సిపాలిటీ పైన



కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడాలని, బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పాలనను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. అవినీతి పరమైన బీఆర్ఎస్, దౌర్జన్యపరమైన కాంగ్రెస్ పాలనను 420 హామీలను చూసి ప్రజలు విసుకు చెందారని ప్రజలందరూ కూడా బిజెపికి ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అందరు కూడా బూత్ పటిష్టంగా చేసుకొని గడప గడపకు మోడీ చేసేటటువంటి అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను తీసుకెళ్లాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వీరాజ్ , జూలూరి మనీష్ గౌడ్ , శీలం సత్యనారాయణ, బాల్నే జగన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, పట్టణ నాయకులు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సిఐ శ్రీనివాస్

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ సిఐగా యం.శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంత కాలం ఇక్కడ పనిచేసిన సిఐ రఘుపతి బదిలీపై వరంగల్‌కు వెళ్లగా ఆయన స్థానంలో శ్రీనివాస్ వచ్చారు. ఈ సందర్భంగా సొఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని పోలీసులకు ప్రజల సహకారం అవసరం అన్నారు. రాభోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# మహిళలకు వడ్డీలేని రుణాలను అందించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త

పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులకు సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వడ్డీ లేని రుణాలు రూ.1 కోటి 61 లక్షల విలువైన చెక్కును మహిళా సంఘాలకు అందించారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకి చీరలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేడు 1 కోటి 61 లక్షల విలువైన వడ్డీని మహిళల ఖాతాల్లో నేటి నుండి జమ చేయనున్నట్లు



తెలిపారు. ప్రతీ మహిళా ప్రభుత్వ ఆర్థిక సహకారం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. ప్రతీ మహిళా ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ రుణాల సహాయంతో ప్రతీ నెల ఎంతో కొంత సంపాదించుకోవాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే నర్సంపేట పట్టణ మహిళా సంఘాల సభ్యులకు 15 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, మెప్మా పీడీ రేణుక, మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహశీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త



శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు సతీమణి దొంతి శాలిని రెడ్డి, మరియు కుమారుడు కూతురు దొంతి అవియుక్త్ రెడ్డి, దొంతి అనన్య రెడ్డిలు దర్శించుకుని మొక్కులు చెల్లించి గద్దెల వద్ద కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు. అదేవిధంగా ఆ తల్లుల దీవెనలు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

# గర్భినీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, జనవరి 19, ప్రభాతవార్త

గర్భినీస్త్రీలు పైష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు అందజేశారు. పుట్టిన శిశువుకు గంట లోపు మురిపాలు పట్టించాలన్నారు. ప్రభుత్వ



ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది, ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాల న్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పల్లె రాధిక, జన్ను సునిత, రమ తదితరులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డా.రవీందర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా భూపాలపల్లి

భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త



ఆదర్శ మున్సిపాలిటీగా భూపాలపల్లి ని తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలోని 5, 6, 7 మరియు 26వ వార్డులలో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులకు, మహిళా సంఘాలకు కోటి రూపాయలు బ్యాంకు లింకేజీ, 20 లక్షలు వడ్డీ లేని రుణాలు అలాగే పురపాలక పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువులు నివాసాల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు వచ్చేస్తున్నాయని ప్రజల రక్షణకు 3 కోట్ల రూపాయల వ్యయంతో పటిష్టమైన రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి మహిళలు పట్ల అపారమైన గౌరవం ఉందని తాము అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. సంక్రాంతి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరెలు ఇస్తామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు అర్హత ఆధారంగానే ఇస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, పెంట్రోల్ బంకులు ఇస్తున్నామని తెలిపారు. నిధులు, నీళ్లు, నియమాలు కోసం ఏర్పడిన తెలంగాణలో గత 10 సంవత్సరాలు వెనుకబాటుకు గురైందని, ఉద్యోగాలు రాలేదని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేయకట్టగానే గ్రూప్ 1,2 3 వన్ ఉద్యోగాలతో శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడు ప్రజల ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం మీకు అన్నివేళల్లో అండగా ఉంటుందన్నారు. అన్ని కులాల వారికి మున్సిపల్ పరిధిలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి సమ్మక్క సారక్క దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు, పేరు మార్పిడి సొంతింటికలను సాకారం చేస్తామని తెలిపారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చుట్టూ అడవి ఉందని అడవి జంతువులు కాలనీలోనికి ప్రవేసించి ప్రజలను బయ భ్రాంతులకు గురి చేసేవని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు రక్షణ గోడ లేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఈ రక్షణ గోడ నిర్మాణం వల్ల అడవి జంతువుల నుండి రక్షణ ఉంటుందని తెలిపారు. లక్ష జనాభా ఉన్న భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులలో సిసి రోడ్లు, మరుగు మరుగు కాలువలు నిర్మాణం, అన్ని కులాలవారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధి సహకరించాలని ఆయన సూచించారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## టిఆర్ఎస్ నాయకుడు బిబి చారి మృతి

భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో చెందిన తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు బేతోజు బ్రహ్మాచారి సోమవారం అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో పార్టీ ఉపాధ్యక్షులుగా మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా, ఎక్స్ అఫీషియల్ మెంబర్గా తన సేవలను అందించారు. కాగా సోమవారం బీబీ చారి మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆయన భౌతిక కాయ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. అంతేకాకుండా టిఆర్ఎస్ కు చెందిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, వార్డు సభ్యులు, జిల్లా మండల పట్టణ నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఆయన మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించారు.

## రసవత్తరంగా ముగిసిన జిల్లా స్థాయి చెస్ పోటీలు

భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక భరత్ ఫంక్షన్ హాల్ లో చెస్ పోటీలను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి శ్రీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు ఈ టోర్నమెంట్ లో 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొత్తం 6 రౌండ్ లలో పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి విశ్వజిత్ సాయి (10000)రూపాయలు, రెండో బహుమతి అభిషేక్ (5000)రూపాయలు, మూడో బహుమతి (3000)మధు శ్రీ గెలుచుకున్నారు. బహుమతుల ప్రధానోత్సవం సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి శ్రీ, అథ్లెటిక్ మరియు చెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య లు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఏర్పడిన తరువాత మొదటి సారి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు, అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు అలాగే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చెస్ ఆడటం వలన ఆలోచన, ఏకగ్రత, ఆత్మవిశ్వసం సహనం పెరుగుతుందని అన్నారు, ఆటలో గెలుపు, ఓటములు సహజమని అన్నారు, టోర్నమెంట్ గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు నగదు పాటు మెమోంటోలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు కౌటాం రవి పటేల్, ఉపాధ్యక్షులు గంట దేవదాస్, ముద్దం బాపు, ప్రధాన కార్యదర్శి బిరెల్లి మహేష్, కోశాధికారి ఎస్ కే అసిఫ్, ముఖ్య సలహాదారుడు కుంభం రమేష్ కార్యదర్శులు కడారి విక్రమ్, ప్రకాష్, ఆత్మకూరి కుమార్, మరపాక రాజేంద్రప్రసాద్, ఈ సీ మెంబెర్స్ ఓదెలు, పాషా, మురళి, రాంనారాయణ, శ్రీరాములు, కిరణ్, సీ ఎహ్ మల్లేష్, ఆదర్శ విద్య సంస్థల చైర్ జనగామ కరుణాకర్ రావు, మహేష్ రెడ్డి, డాక్టర్ ప్రధాన్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు, రాష్ట్ర ప్రధాన కోచ్ సంపత్ మరియు క్రీడాకారులు మరియు వారి తల్లిదండ్రులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రిని సన్మానించిన సర్పంచ్

రేగొండ జనవరి 19 ప్రభాతవార్త :



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను రేగొండ సర్పంచ్ వారణాసి మోనిక అంజి శాలువాతో సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సర్పంచ్ మోనిక అంజి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాల్వతో సన్మానించారు. మండల కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి

చిట్యాల, జనవరి 19 ప్రభాతవార్త :



చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు రామస్వామి, జెట్టి దశయ్య లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు, బుర్ర వెంకటేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, ఏబీవీపీ హాస్టల్ వెల్ఫేర్ బాధ్యుడు వేల్పుల రాజకుమార్, వార్డు సభ్యురాలు వేల్పుల లక్ష్మి శ్రీ, బిజెపి మండల నాయకుడు మణికుమార్ ఉన్నారు. అలాగే చిట్యాల బిజెపి నాయకుడు రాయిని శ్రీనివాస్ అనారోగ్యం పాడిన పడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చాడు. శ్రీనివాసులు పరామర్శించిన సత్యపాల్ రెడ్డి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## రేగొండ సర్పంచ్ పై క్రిమినల్ కేసు పెట్టాలి

**తాసిల్దార్ ను సస్పెండ్ చేయాలి**

**సర్పంచ్ పదవిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

రేగొండ జనవరి 19 ప్రభాతవార్త :

ఎన్నికల్లో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి గెలుపొందిన రేగొండ సర్పంచ్ మోనికపై క్రిమినల్ కేసు పెట్టాలని, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం జారీచేసిన తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫిర్యాదు చేశారు. రేగొండ మండల కేంద్రానికి చెందిన వారణాసి మోనిక బీసీ అయినప్పటికీ ఎస్సీ రిజర్వేషన్లో ఎస్సీగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించిందని మండల కేంద్రానికి చెందిన దళిత సంఘం నాయకులు కోలేపాక బిక్షపతి, గజ్జల పైడయ్య, గడ్డం సుధాకర్ లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మోనిక తాత తమ్మల్ల రాజు ఆర్.ఎం.పి డాక్టర్ గా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ధర్మసాగర్ మండలం నుండి రేగొండకు వలస వచ్చారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజుకు కుమారుడు రవి, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని, వారు రంగయ్యపల్లి, రేగొండ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నారని రుజువులు చూపించారు. పాఠశాల రికార్డుల్లో తమ్మల్ల బిసి డిగా ఉందని పేర్కొన్నారు. కావాలనే సదుద్దేశంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించి గోసంగి కులంగా చెప్పుకొని ఎస్సీ రిజర్వేషన్ ధ్రువపత్రాన్ని తీసుకొని పోటీ చేసి గెలుపొందిందని తెలిపారు. బీసీ అయినప్పటికీ ఎలాంటి విచారణ చేయకుండా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికలు రద్దుచేసి, మోనిక పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి ఉన్నారు.



# రుణాల పంపిణి ప్రక్రియను పూర్తిచేయాలి

-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

మహబూబాబాద్ ప్రతినిధి,జనవరి19,ప్రభాతవార్త: వడ్డీలేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు, వడ్డీలేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాలకు ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మహిళా సంఘాల్లో లేని వారిని రేషన్‌కార్డుల ఆధారంగా గుర్తించాలని పంపిణీ కార్యక్రమాల్లో రద్దీ లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ నుండి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జెసి అనిల్‌కుమార్, మధుసూదనరాజు, ఆర్డీవో కృష్ణవేణి, డిహెచ్ఎస్ఓ మరియన్న, మెప్మా అధికారి విజయ, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

-డిఎస్పి తిరుపతిరావు

మహబూబాబాద్ క్రైమ్,జనవరి19,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించడంలో కృషిచేయాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు రోడ్ భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జీబ్రాక్రాసింగ్ వినియోగించడం, వాహనాలను ఓవర్‌టేక్ చేయకుండా ఉండడం, సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడుపకుండా ఉండడం, తదితర రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్, మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్, ప్రిన్సిపల్ బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా ప్రదర్శన

మహబూబాబాద్ టౌన్,జనవరి19,ప్రభాతవార్త:



కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంజూరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య మాట్లాడుతూ గత 11ఏళ్లుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తు చట్టాలను చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబాని, అదాని వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టిందన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. వెంటనే రైతువ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లేనియెడల బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాదుల శ్రీనివాస్, శెట్టి వెంకన్న, వీరయ్య, రాజన్న, సోమయ్య, రాజు, ఉపేందర్, రాజమౌళి, సుధాకర్, వెంకటరెడ్డి, వెంకన్న, యాకుబ్, నాగన్న, జయరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను అడ్డుకున్న 9వ వార్డు బిసి కాలనీ వాసులు

మహబూబాబాద్ టౌన్,జనవరి19,ప్రభాతవార్త: మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు చేదు అనుభవం ఎదురైంది. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు బిసి కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వెళ్లిన క్రమంలో సదరు కాలనీవాసులు మాజీ వార్డు కౌన్సిలర్ అభివృద్ధి పేరుతో పెద్దమొత్తంలో సొమ్ము దండుకున్నాడని, బిసి కాలనీకి ఎలాంటి అభివృద్ధి చేయలేదని వారు ఆరోపించారు. పనులు చేయకుండానే బిల్లులు దండుకున్నాడని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఓట్లు రాగానే బిసి కాలనీ గుర్తుకొచ్చిందా అని ఎమ్మెల్యేను నిలదీశారు. గతంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా అవినీతికి పాల్పడిన మాజీ కౌన్సిలర్‌ను వెంటబెట్టుకొని రావడం విడ్డూరంగా ఉందని కాలనీవాసులు మండిపడ్డారు. దీంతో చేసేదేమి లేక తూతూ మంత్రంగా కాలనీవాసులు లేకుండానే శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే వెనుదిరిగారు.



## గార్లలో ఉచిత పశుగర్భకోశ శిభిరం

గార్ల,జనవరి19,ప్రభాతవార్త:



మండలంలోని పాతపోచారం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు గర్భకోశ శిభిరాన్ని సర్పంచ్ బాదావత్ రమ్య నాగార్జున ప్రారంభించారు. పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించి ఆడ దూడెలను పొందవచ్చని తెలిపారు. ఈ శిబిరంలో 44ఎదకు రాని పశువులుకు చికిత్స, 26పశువులకు చూడి పరీక్షలు, 36దూడలకు నట్టల నివారణ మందులు, 79పశువులకు సాధారణ చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సురేష్ కుమార్, సిబ్బంది శేఖర్, గోపాలమిత్ర సంజీవ్, నగేష్, రవి, ఉపసర్పంచ్ సురేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, రైతులు శ్రీను, భాస్కర్, ఉపేందర్ పాల్గొన్నారు.

## మున్నేరు టు పాలేరు కెనాల్‌ను రద్దు చేయాలి

గార్ల,జనవరి19,ప్రభాతవార్త:



మున్నేరు టు పాలేరు కెనాల్‌ను రద్దు చేసి వెంటనే జీవో నెంబర్ 98ను ఉప సంహరించుకోవాలని మున్నేరు జలసాధన కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అంజనాపురంలో రెవెన్యూ అధికారులు సర్వే చేస్తుండగా రైతులతో కలసి కమిటీ సభ్యులు సర్వేను అడ్డుకున్నారు. కొంత ఘర్షణ వాతావరణం చోటుచేసుకోవడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. అనేక దశాబ్దాలుగా మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేయాలని తద్వారా గార్లతో పాటు ఏడు మండలాల్లో 35వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అనేక ఉద్యమాలు చేసినా పట్టించుకోకుండా గార్లకు తీరని అన్యాయం చేశారని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాస్, సక్కు, రాధాకృష్ణ, సత్యం, శివకృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదవాని ఇంటి కోసం ఉన్న ఇసుక సీజ్ చేయడం అన్యాయం

చిన్నగూడూరు,జనవరి19,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వ అధికారులు పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి డంపు చేసిన ఇసుకను సీజ్ చేయడం అన్యాయమని బారాన వార్డు సభ్యులు అనిల్ అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారం చేస్తూ డంప్ చేసుకున్న వారి ఇసుకను సీజ్ చేయకుండా అధికారులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించాడు. ఇటీవల అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని తహశీల్దారు కార్యాలయంలో పెట్టగా అవి మాయమైయ్యాయని వాటి మీద పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపించాడు.

## జాబ్ మేళ

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి19,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా వెంకట్ సాయి ఎంటర్ ప్రైజేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మహబూబాబాద్, మరిపెడ, తొర్రూరు ప్రాంతాల్లో టెక్నీషియన్/మెకానిక్/హెల్పర్‌గా ఉద్యోగ అవకాశాలు కల్పించడం కొరకు ఈ నెల 21న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహిసునతన్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఉదయం 10.30 గంటల నుండి 2గంటల వరకు తమ విద్యార్హతలతో జిల్లా ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## దంతాలపల్లి హత్య కేసులో నిందితునికి జీవితఖైదు

మహబూబాబాద్ టౌన్,జనవరి19,ప్రభాతవార్తం: మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.డి అబ్దుల్ రఫీ తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళితే దంతాలపల్లి మండలంలోని రేపోని గ్రామ ఎస్సీ కాలనికి చెందిన మిడతపల్లి మంగమ్మ పిర్యాదు చేయగా వీరారం గ్రామానికి చెందిన గుండె అజిత్ నిందితుడిగా నమోదైయ్యాయి. కేసుకు సంబందించిన సాక్ష్యాదారాలను కోర్టు పరిశీలించిన అనంతరం నిందితుడు నేరం రుజువవడంతో సీఆర్పీసీ సెక్షన్ 235(2) ప్రకారం జీవిత ఖైదుతో పాటు 10సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.30వేల జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ ఇంచార్జ్ పిపి కొంపల్లి వెంకటయ్య నడిపించగా కోర్టు లైజన్ అధికారిగా ఎస్సై జీనత్, కేసు బ్రీఫింగ్‌ను పి.రాజు, గణేష్, తొర్రూరు సిఐ లు చేపట్టారు. దంతాలపల్లి పోలీసుల సమిష్టి కృషితో నిందితుడికి శిక్ష ఖరారైందని జిల్లా ఎస్పి శబరీష్ వారిని అభినందించారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి సర్పంచ్ రాజేందర్ నాయక్

*నరసింహులపేట జనవరి 19*

నిరుపేదలకు ఒక వరం సీఎం సహాయనిధి అని లోక్యతండ సర్పంచ్



గుగులోతు రాజేందర్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని లోక్యతండ గ్రామపంచాయతీలో సీఎం ద్వారా మంజూరైన చెక్కులను డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు చెక్కులను లబ్ధిదారులు అయిన భూక్యాసింధు 30 వేలు గుగులో తు కైకా 25 వేలు అనూష 17వేల చెక్కులను అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాందాస్ గ్రామ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాగులో రైతులు మేలుకొవలు పాటిస్తే అధిక దిగుబడులు

## మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

*నరసింహుల పేట జనవరి 19 ప్రభాతవార్త*

వ్యవసాయ సాగులో రైతులు అధిక దిగుబలు సాధించాలంటే పంటల



సాగులో మేలుకొవులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని నరసింహాపురం బంజర గ్రామంలో మొక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు లద్దె పురుగు మొగులు పురుగు అధికంగా ఉన్నందున వీటి నివారణకు సంబంధిత మందులు పిచికారు చేసి పంటలను కాపాడుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న నరసయ్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*నరసింహుల పేట జనవరి 19 ప్రభాతవార్త*

బడుగు బలిన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ్యం అని పెద్ద నాగారం గ్రామ సర్పంచ్ మందుల రఘు అన్నారు. సోమవారం పెద్దనాగరం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు గ్రామంలో మంజూరైన సుమారు మూడు లక్షల సీఎం సహా నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలు మేనిఫెస్టో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచి ప్రభుత్వ అందించే ప్రతి సంక్షేమ పథకం ఎలాంటి రాజకీయ వివక్షత లేకుండా నిరుపేదలకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పగిడిపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి సంజీవరెడ్డి రమేష్ మురళి నరేష్ మహేందర్ రమేష్ నరసయ్య వార్డు సభ్యులు పరశురాం రమేష్ మానస శృతి సరిత తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవాలి

*తొర్రూరు జనవరి 19 ప్రభాతవా*

గర్భిణీలు ప్రతి ఒక్కరూ పోషకాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ సుగుణాకర్ రాజు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్



కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 45 మంది గర్భిణీలకు ప్రోటీన్ పౌడర్, మల్టీ విటమిన్ సిరప్ లు,150 మంది రోగులకు అల్పాహారం అందజేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రామ్ నరసయ్య తో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు.దైనందిన జీవితంలో వ్యాయామం భాగం చేసుకోవాలని సూచించారు.సమయానికి నిద్రపోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు.గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన బిడ్డ జన్మించాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవడం అవసరమన్నారు.లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు.ఈకార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్లు నందన దేవి, డాక్టర్ మిరాజ్, డాక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి....

*తొర్రూరు జనవరి 19 ప్రభాతవా*

అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 3వ అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు యూనిఫామ్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల విద్యా, ఆరోగ్య అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యమని, చిన్నారులకు అవసరమైన మౌలిక వసతులు, పోషకాహారం,విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.యూనిఫామ్ పంపిణీ ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెరిగి,సమానత్వ భావన బలపడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని,



ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ కమలాదేవి,ఏసిడిపిఓలు విజయలక్ష్మి ్మ,సంకీర్తన, సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి, శోభ,ఉష రాణి, గౌసియా,నాగమణి, సునీత, విజయ, సరిత,అంగన్వాడి టీచర్ ప్రమీల,ఆయా తదితరులు పాల్గొన్నారు.

# కోమటిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

*ఇనుగుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ఉమ్మడి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం ఉమ్మడి గ్రామ సర్పంచులు మహబూబాబాద్ డిపో మేనేజర్ (డిఎం) వి. కళ్యాణ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మద్దెల బిక్షపతి , ఇస్లావత్ నరేష్ , మరియు నూనావత్ భద్రు మాట్లాడుతూ.. కోమటిపల్లి పరిధిలోని గ్రామ ప్రజలు, విద్యార్థులు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీఎం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లాలన్నా, ప్రజలు అత్యవసర పనుల నిమిత్తం పట్టణానికి రావాలన్నా ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని, దీనివల్ల ఆర్థికంగా భారమవడమే కాకుండా సమయం కూడా వృథా అవుతోందని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ కళ్యాణ్, త్వరలోనే రూట్ సర్వే నిర్వహించి కోమటిపల్లి ఉమ్మడి గ్రామాలకు బస్సు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన అవసరం :ఎస్సై చిర్ర రమేష్ బాబు

*నెల్లికుదురు,జనవరి 19,ప్రభాతవా*

డ్రంక్ అండ్ డ్రైవ్ – రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు.సోమవారం నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పోలీస్ శాఖ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ – రోడ్డు భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించబడింది. డ్రంక్ అండ్ డ్రైవ్ – రోడ్డు భద్రత పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



విచ్చేసిన స్థానిక ఎస్సై మాట్లాడుతూ.....దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం సేవించి వాహనం నడపడమేనని, ఇది కుటుంబాలను విచ్ఛిన్నం చేసే ప్రమాదకరమైన అలవాటని అన్నారు. ఒక చిన్న నిరక్ష ్యం జీవితకాల నష్టానికి దారితీస్తుందని, యువత ముందుగా మార్పు తీసుకురావాల్సి న బాధ్యత ఉందని పేర్కొన్నారు.డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి అంశాలు కూడా ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు. ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు దేశవ్యాప్తంగా ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని ప్రతి సంవత్సరం వేలాది మంది తమ ప్రాణాలను కోల్పోతుండగా, లక్షలాది మంది శాశ్వత వికలాంగతకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో"త్ప్ర్యు త్త్రి" (సురక్షి తంగా చేరుకోండి) అనే నినాదం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని తెలిపారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు లైసెన్స్‌తోనే వాహనం నడపాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను గౌరవించాలని సూచించారు. జీబ్రా క్రాసింగ్, స్పీడ్ లిమిట్స్‌ను గౌరవించాలని, సూచించారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ఎస్సై గంగారపు కరుణాకర్

*ఇనుగుర్తి, జనవరి 19,ప్రభాతవా*

ప్రయాణికుల భద్రతే లక్ష ్యంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఎస్ఐ కరుణాకర్ సూచించారు. సోమవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆటో యూనియన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తు ందని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించడం వల్ల అటు డ్రైవర్లకే కాకుండా, ఇటు ప్రయాణికులకు కూడా రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రవాణాకు ఆటోలే ప్రధాన ఆధారమని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి ప్రమాద రహిత సమాజానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుజ్జునూరి శ్రీకాంత్, ఆటో యూనియన్ డ్రైవర్లు దేవులపల్లి వెంకన్న, లింగాల శ్రీను, యాకయ్య, లక్ష్మయ్య, సలీం, ప్రవీణ్, ఉప్పలయ్య, రాజు, గ్రామ ప్రజలు రాజేందర్ రెడ్డి, మంకాళి సలీం, తిరుపతి రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, నాగేల్లి రాములు, జానీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

*గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త*

మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని అలా చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలకు కారకులవుతారని గూడూరు సిఐ జిడి సూర్యప్రకాష్ అన్నారు. రోడ్డు భద్రతా సూత్రాలపై అవగాహన కలిగించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్-అలైవ్' వారోత్సవాల్లో భాగంగా సోమవారం గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులను సమావేశ పరచి వారికి పలు సూచనలు చేసారు. డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం, అజాగ్రత్తల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఆగమయ్యే పరిస్థితి ఉంటుందని అన్నారు. పోలీసులు నిర్వహించే డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడి జైలుకు వెళుతున్నవారు, జరిమానాలు కడుతున్నవారు ఎందరో ఉన్నారని, చట్ట పరమైన చర్యలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సిఐ కోరారు. మండలంలో కూడా కొందరు డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టు పడినప్పటికీ వారి పేర్లను ఇప్పటి వరకు బహిర్గతం చేయలేదని, ఇకముందు అలా ఎవరన్నా పట్టుపడితే వారి పేర్లను బయటకు వెల్లడించడం తప్పదని అన్నారు. మద్యపానం సేవించి మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. యాక్సిడెంట్ జోన్లుగా గుర్తించిన చోట, మూలమలుపుల వద్ద వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణదారులు కూడా తమ దుకాణాల ముందు రోడ్డుపై వాహనాల పార్కింగ్ చేయకుండా చూసుకోవాలన్నారు. మండలంలోని అప్పరాజుపల్లి క్రాస్‌రోడ్డు, దామరవంచ క్రాస్‌రోడ్డు, గూడూరు బస్టాండ్ సెంటర్, మర్రిమిట్ట ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే స్పాట్‌లుగా గుర్తించడం జరిగిందన్నారు. రోడ్లపై ప్రయాణించే వారు క్షేమంగా తమ గమ్యానికి చేరే విధంగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ సందర్భంగా అరైవ్-అలైవ్ ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి

*గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రణాళికా బద్ధంగా ఖర్చులను తగ్గించుకొని పొదుపును అలవరచుకోవాలని, తమ డబ్బు భద్రత కొరకు బ్యాంకుల సేవలను వినియోగించుకోవాలని మహబూబాబాద్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి కోరారు. మండలంలోని తీగలవేణి గ్రామంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ బ్యాంకుల ఖాతాదారులకు ఆర్థిక స్థిరత్వం, భద్రత, ఆర్థిక ప్రమాదాల నివారణ గురించి పలు సూచనలు చేసారు. బ్యాంకుల ద్వారా అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలను కూడా ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మొబైల్ ఓటిపిలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్నవారు సకాలంలో తమ కిస్తులు చెల్లిస్తూ రుణాల ప్రక్రియకు సహకరించాలని, వడ్డీ రాయితీలను పొందాలని కోరారు. పంట రుణాలు పొందిన రైతులు, పొదుపు సంఘాల మహిళలు దీనిని క్రమంతప్పకుండా పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత క్యాలండర్లను ఆవిష్కరించడంతో పాటు బ్యాంకు సేవలకు సంబంధించి పలు విశయాలపై అవగాహన కలిగిస్తూ ముద్రించిన పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ దారావత్ రాజు, గూడూరు యుబిఐ మేనేజర్ రవి, ఎస్‌బిఐ మేనేజర్ పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా యూనియన్ బ్యాంక్ సబ్ బ్రాంచిని తీగలవేణి గ్రామంలో ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు సర్పంచ్ రాజు తెలిపారు.




## పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

*గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త*

పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సిపిఎం సబ్‌డివిజన్ కమిటీ కార్యదర్శి నక్క సైదులు అన్నారు. గూడూరులో సోమవారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయని పాలకుల తీరు పట్ల ఉద్యమించాలన్నారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందక అనేక ఇబ్బందులు పడ్డారని, పంటలు నష్టపోయారని అన్నారు. కనీసం యాసంగి పంటల సాగుకైనా రైతులకు సకాలంలో ఎరువులను సబ్సిడిపై అందించాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామీణ కూలీలకు ఉపాది హామీ పనులు ప్రారంభించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ సమావేశంలో అడ్డూరి బ్రహ్మచారి, కొమురం భాగ్యలక్ష్మి, మన్యం మల్లేష్, సుమలత, మల్లయ్య, వెంకన్న, రమేష్, చారి పాల్గొన్నారు.



## మల్బరీ సాగుతో రైతులకు అధిక ఆదాయం

### జిల్లా ఉద్యానవన అధికారి జినుగు మరియ

*ఇనుగుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:*

మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారానే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని, ముఖ్యంగా మల్బరీ సాగుతో నెలనెలా స్థిరమైన ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. సోమవారం ఆయన డోర్నకల్, కేసముద్రం, ఇనుగుర్తి ,తొర్రూర్, నెల్లికుదురు మండలాల్లోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న మల్బరీ తోటలను సందర్శించి, రైతులకు సాంకేతిక సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్బరీ సాగు విశిష్టతలను వివరిస్తూ.. పంట మార్పిడి ద్వారా మల్బరీ సాగు చేస్తే ఎకరానికి ఏడాదికి రూ. 2 లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చు. మొక్కల మెయింటెనెన్స్, పురుగుల పెంపకానికి షెడ్ల నిర్మాణం, మరియు పరికరాల కోసం ప్రభుత్వం ఎకరానికి రూ. 5 లక్షల వరకు రాయితీ అందిస్తోంది. అంతర పంటగా పండ్ల తోటలు, ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటగా సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందవచ్చు. ఈ పంటకు కోతులు, కుక్కలు లేదా దొంగల బెడద ఉండదు. పురుగు మందులు, రసాయన ఎరువుల అవసరం చాలా తక్కువ. పైగా పండించిన గూళ్లకు ప్రభుత్వం ద్వారా ఖిబై బ్యాక్ఖి సౌకర్యం కలదు. పట్టా భూమి, నీటి వసతి కలిగిన రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. పర్యావరణానికి మేలు చేసే పట్టు పరిశ్రమ రైతులకు బంగారు భవిష్యత్తును ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారి సురేష్, రైతు బానోత్ చంద్రశేఖర్, బిందు సేద్య ప్రతినిధులు ప్రసాద్, అశోక్, కారంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.






## ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*కొత్తగూడ, జనవరి 19, ప్రభాత వార్త*

కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు మేడారం వెళ్లేదుకు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ,!!మాజీ



సర్పంచ్ రణధీర్ అన్నారు. మండల కేంద్రంలోని అంగడి సెంటర్ లో సోమవారం వారు మాట్లాడుతూ నర్సంపేట ఆర్టీసీ ఆధ్వర్యం మేడారం వెళ్లే దుకు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని మహిళలకు ఉచిత ప్రయాణం, పురుషులకు 330 కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్టీసీ మేడారం ఇంచార్జి కొమ్మాలు, రమేష్ పాల్గొన్నారు.

## జాతర కు సెలవులు ప్రకటించాలి

*కేసముద్రం, జనవరి 19, ప్రభాతవా*

మేడారం సమ్మక్క జాతర జరిగే రోజుల్లో ప్రభుత్వం సెలవులు ప్రకటించాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని అర్పణపల్లి పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా జరిగే ఈ జాతర ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులకు తెలంగాణ సంస్కృతిని అర్థం చేసుకునే గొప్ప అవకాశం లభిస్తుందన్నారు. ఈ జాతర



సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో దైవ దర్శనం చేసుకుంటారని, ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు సమ్మక్క, సారక్క తల్లులు కొలువుదీరిన మరుసటి రోజును సెలవు దినంగా ప్రకటిస్తూ వస్తున్నాయని, దీనివల్ల ఏర్పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జాతర జరిగే మూడు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు సెలవు దినాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊటుకూరి ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయులు అప్పాల నాగరాజు, నరసింహస్వామి, భూక్య శ్రీను, రమాదేవి పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పి కాల్వ మరమ్మత్తుల కోసం పరిశీలన

*నెల్లికుదురు,జనవరి 19, ప్రభాతవార్త*

రెడ్లవాడ నుండి మెచరాజుపెల్లి కి వచ్చే ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా కాల్వ మరమ్మతుల కోసం సోమవారం సంబంధిత అధికారులతో కాలువను పరిశీలన చేసినట్లు పెద్ద తండ సర్పంచ్ బాదావత్ సుధారాణి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ సురేష్, డిఈరాందాస్, మాజీ సర్పంచ్ బాదావత్ పరమేష్, బాదావత్ యాకేందర్, రైతులు బాదావత్ వీరన్న, రాజు, వెంకన్న, తరుణ్ తదితరులు పాల్గొన్నారు



# కేయూ వసతిగృహాలు -ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ ఒప్పందం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 (ప్రభాతవార్త) :

కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వసతి గృహాల సంచాలకులు ముల్కనూర్ కోఆపరేటివ్ సంస్థల మధ్య అవగాహనా ఒప్పందం (ఎంఒయూ) కుదిరినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం తెలిపారు. ఈ అవగాహనా ఒప్పందం ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సమక్షంలో కుదిరింది. ఈసందర్భంగా వసతి గృహాల సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, ముల్కనూర్ కోఆపరేటివ్ సంస్థ ప్రతినిధులు రామ్‌రెడ్డి, అభిలాష్ రెడ్డిలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా విశ్వవిద్యాలయ వసతి గృహాలకు బియ్యం సరఫరా చేయడానికి అవసరమైన నిబంధనలు ఖరారు చేయబడినట్లు రిజిస్ట్రార్ వివరించారు. ఈ ఎంఒయూ ఒక ఆరు నెలల కాలము అమల్లో ఉంటుందని తెలిపారు. ఉత్పత్తి కేంద్రాల నుండి విశ్వవిద్యాలయ వసతి గృహాలకు నేరుగా బియ్యం సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. అవగాహనా ఒప్పందం ద్వారా సరఫరా వ్యవస్థలో పారదర్శకతకు అవకాశం కలుగుతుందని, బరువు, నాణ్యత విషయంలో ఒప్పంద నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్, విశ్వవిద్యాలయ వసతి గృహాల చైర్మన్ ఆచార్య టి.మనోహర్, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య పి.వరలక్ష్మీ, ఆచార్య ఎస్.జ్యోతి, డాక్టర్ ఎన్.రమణ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ప్రజలందరి సంస్థ రూ.150 కోట్లతో బస్టాండ్‌ల అభివృద్ధి

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**రేగొండలో రూ.3.75 కోట్లతో బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన**

రేగొండ జనవరి 19 (ప్రభాతవార్త) :

ఆర్టీసీ రాష్ట్ర ప్రజల అందరి సంస్థ అని, రవాణా వ్యవస్థలో ప్రజల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో మూడు కోట్ల 70 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్తతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 95 డిపోలు, 341 బస్టాండ్లు ఉన్నాయని రోజుకు 10 వేల బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్నారన్నారు. ప్రతి రోజు 35 లక్షల కిమి ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రతి గ్రామానికి బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 బస్సులు, 3 వేల మందికి పైగా సిబ్బంది ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 కోట్లతో



బస్టాండ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2012 తదుపరి ఒక్క ఆర్టీసీ బస్సు కొనుగోలు చేయలేదని తాము అధికారం చేపట్టిన తర్వాత నూతన బస్సులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆర్థిక సంక్షేమం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తేదిని ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో సంస్థను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టీసీ మనందరి సంస్థఅని దీనికి ఒనర్లు ఎవరూ ఉండరని ప్రజలే ఒనర్లు అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ తదుపరి మేడారంలో మొట్టమొదటిసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. సారలమ్మ సమ్మక్క తల్లుల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. అనంతరం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ రేగొండ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు సెంటర్ ఏర్పాటు చేయటం ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణం వల్ల చిట్యాల, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. 2009లో నియోజకవర్గం ఏర్పడిన నుంచి బస్టాండ్ కావాలని ఎన్నో ప్రయత్నాలు జరిగినప్పటికీ నెరవేర్చలేదని తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చినట్లు తెలిపారు. ఈ బస్టాండ్ లో బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2 సంవత్సరాల్లో నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన 24 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూ హక్కులు కల్పించామన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 2వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కావొచ్చాయని త్వరలో గృహప్రవేశాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యం కొరకు అదనపు బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మేడారం వెళ్లే భక్తులకు ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 3.75 కోట్లతో నిర్మించిన ఈ బస్టాండ్ ప్రజలకు అందుబాటులోకి రానుండడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , కార్పొరేషన్ ఈడీ సలోమన్, ఆర్ఎం విజయభాను డిఎం హిందూ, ఆర్టిఓ సంధాని, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో మళ్లీ గుడుంబా గుప్పు

**-రహస్య ప్రాంతాల్లో తయారీ కేంద్రాలు**

**-పల్లెల్లో చెలరేగుతున్న తయారీదారులు**

**-ఎక్సైజ్ శాఖ చర్యలు శూన్యం**

బయ్యారం,జనవరి19,(ప్రభాతవార్త):

బయ్యారం మండలవ్యాప్తంగా ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షణ లోపం వలన గుడుంబా తయారీ మళ్లీ ఒక కుటీర పరిశ్రమగా తయారైంది. గుట్టలు, అటవీ ప్రాంతాలు, వ్యవసాయ బావుల వద్ద గుట్టుగా గుడుంబా తయారుచేసి విక్రయిస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన ఈ మత్తు పానీయాన్ని తాత్కాలిక మత్తు కోసం తాగిన అనేకమంది మృత్యువాత పడుతున్నారు. వందల సంఖ్యలో అనారోగ్యం పాలై బతికున్న శవాలుగా మారిపోతున్నారు. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్న గత ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సమస్యను సామాజిక కోణంలో ఆలోచించి జీవనోపాధి కోసమే కొందరు గుడుంబా తయారుచేస్తున్నారని గ్రహించి వారికి పునరావాసం కల్పించాలనే లక్ష్యంతో 2017మార్చిలో 216జీవో తీసుకొచ్చారు. గుడుంబా తయారిని వృత్తిగా మార్చుకున్న వారి మార్పు కోరుకుంటూ పునరావాస పథకాన్ని అమలు చేసి ప్రత్యమ్నాయ ఉపాధికి బాటలు వేశారు. పునరావాసం కింద ఒక్కో కుటుంబానికి నాటి ప్రభుత్వం రూ.2లక్షల ఆర్థికసాయం అందించింది. గత ప్రభుత్వంలో పునరావాస పథకం తీసుకొని వ్యాపారాలు చేసుకుంటున్న గుడుంబా తయారిదారులు మరల దారి



తప్పుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసులు పెట్టి జైల్లో పెట్టడం, తహశీల్దారు వద్ద బైండోవర్‌లు చేయడం, రెండు, మూడ సార్లు పట్టుబడితే పెద్దమొత్తంలో జరిమానాలు విదిస్తామని హెచ్చరించడంతో ఎక్సైజ్‌శాఖ కొంత వరకు గుడుంబాను అరికట్టగలిగింది. ప్రభుత్వం మారడంతో తయారీదారులు విజృంభిస్తున్నారు. గత మూడు, నాలుగు నెలల నుండి రెచ్చిపోయి మరి ఎక్కడ పడితే అక్కడ గుడుంబా తయారు చేస్తున్నారు. తాజా పరిస్థితిని గమనిస్తే 2022ముందు పరిస్థితులు పునరావృతం అవుతాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని జగ్నతండా, జాప్రాబాద్, సిన్నతండా, బంధ్యకుంట, తీత్రితండా, నారాయణ పురం, బోటితండా, చుంచుబంధంతండా, కోయగూడెం, కిష్టాపురం తండా తదితర గ్రామాల్లో రహస్యంగా గుడుంబా తయారు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో ఎక్సైజ్ అధికారులు నిఘా పెట్టి దాడులు చేస్తున్నా గుడుంబా తీయారి మాత్రం ఆగడం లేదు.

**-ముడి సరుకు ఎక్కడిది..?**

గుడుంబా తయారికి ప్రాణాలకు హాని చేసే మత్తుపదార్థాలను వాడుతున్నారు. బెల్లం, పటిక, జీడి గింజలు, నాగస్వరం బిల్లలతో పాటు పైరుకు ఎరువుగా వాడే యూరియాను వాడుతున్నట్లు తెలుస్తుంది. నాటి నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఎక్కడ పడితే అక్కడ విచ్చల విడిగా బెల్లం విక్రయిస్తున్నారు. పెద్ద మొత్తంలో బెల్లం ఆటోలో, కార్లలో తరలిస్తున్నట్లు తెలుస్తుంది. గుడుంబా స్థావరాలపై అధికారులు నిరంతర నిఘా పెట్టినప్పటికి అనేక రహస్య ప్రదేశాల్లో గుడుంబా తయారవుతున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం పరిష్కారం చూపించాలని లేనియెడల ఎందరో అమాయకులు గుడుంబా రక్కసికి బలికాక తప్పదని వాదనలు వినిపిస్తున్నాయి.

# ఫిబ్రవరి 26, 27 తేదీలలో జాతీయ సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 (ప్రభాతవార్త) :



వికసిత్ భారత్ లక్ష్యాలు, సుస్థిరాభివృద్ధి అనే అంశంపై కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహణకోసం సోమవారం అర్థశాస్త్ర విభాగంలో ఆచార్య బి.సురేశ్‌లాల్, డీన్ సోషల్ సైన్స్, అండ్ ఆర్ట్స్ అధ్యక్షతన సన్నాహక కమిటీ సమావేశం జరిగింది. సోషల్ సైన్స్, ఆర్ట్స్ శాఖల అధిపతులు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర తిరిగ రాసేందుకు విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు సదస్సులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇప్పటి వరకు సదస్సుకోసం దాదాపు 50 అబ్స్ట్రాక్ట్ పేపర్లు వచ్చినాయని, ఈ సందర్భంగా అబ్స్ట్రాక్ట్ పేపర్ పంపడం కోసం ఈనెల 27వరకు పెంచిన జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు. వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఆర్.మేఘన, డాక్టర్ బి.రాధికా రాణి, డాక్టర్ ఎం.స్వర్ణలత, డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ టి.రాజ్‌కుమార్, డాక్టర్ ఎం.లింగయ్య, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య సురేష్ లాల్ ఆవిష్కరణకు పేటెంట్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 (ప్రభాతవార్త) :

కాకతీయ విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు, విభాగాధిపతి, సోషల్ సైన్సెస్ విభాగాల డీన్, ఆర్ట్స్ విభాగాల ఇన్‌చార్జ్ డీన్, దూరవిద్య కేంద్ర సంచాలకులుగా సేవలందిస్తున్న ఆచార్యులు డా.బి.సురేష్ లాల్ స్మార్ట్ ట్రైబల్ ఈ-మార్కెట్ కియాస్క్ అనే ఆవిష్కరణకు పేటెంట్‌ను పొందినట్లు తెలిపారు. ఈ పేటెంట్‌ను కంప్ట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్ అండ్ ట్రేడ్ మార్క్స్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆఫీస్, యునైటెడ్ కింగ్‌డమ్ నుండి మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, ఆచార్య డా. బి. సురేష్ లాల్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

## ప్రతాపగిరి ప్రగతి పథం

**-సర్పంచ్ వూర వెంకటేశ్వరరావు అధ్యక్షతన తొలి గ్రామసభ**

**-త్రాగునీటి సమస్యలే లక్ష్యంగా గ్రామసభ తీర్మాణం**

**-గొంతెమ్మ జాతర నిర్వహణపై ప్రత్యేక చర్చ..**

కాటారం, జనవరి 19, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ వూర వెంకటేశ్వర రావు అధ్యక్షతన తొలి గ్రామసభను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, చేపట్టబోయే నూతన పనులపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక తీర్మాణాలు చేశారు. వేసవి దృష్ట్యా గ్రామస్తులకు ఎదురవుతున్న త్రాగునీటి ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సభలో నిర్ణయించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో అవసరమైన చోట మట్టి రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు తీర్మాణం చేశారు. దీనివల్ల రవాణా సౌకర్యం పెరగడంతో పాటు కూలీలకు ఉపాధి దొరుకుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న గొంతెమ్మ జాతర ఏర్పాట్లపై చర్చించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ వూర వెంకటేశ్వర రావు కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మహేష్ తిరుపతి రావు, ఉప సర్పంచ్ బియ్యన రాజయ్య, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, గ్రామ శాఖ అధికారులు, పంచాయతీ కారోబర్ మెండమల్లేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పలిమెలలో ఉత్సాహంగా 'సీఎం కప్' క్రీడలు

**-కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్సై రమేష్**

పలిమెల, జనవరి 19, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్-2026 క్రీడా పోటీలు పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో భాగంగా సోమవారం కబడ్డీ, వాలీబాల్ మ్యాచ్‌లను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలిమెల ఎస్సై జే.రమేస్ ముఖ్య అతిథిగా హజరై క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు మానసికి ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లలో కబడ్డీ విజేతలుగా ప్రథమ స్థానం ఇందరూరి శ్రీకాంత్ టీం, ద్వితీయ స్థానం కుమార్ నవదీప్ టీం. వాలీబాల్ విజేతలుగా ప్రథమ స్థానం బోడాయిగూడెం టీం, ద్వితీయ స్థానం కామన్‌పల్లి టీంలుగా నిలిచినట్లు తెలిపారు. పోటీల అనంతరం సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి అధ్యక్షతన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..సీఎం కప్ పోటీలు గ్రామీణ క్రీడాకారులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తున్నాయని, ఇలాంటి పోటీలు వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, స్థానిక యువత, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణంపై 'ప్రజావాణి'లో ఫిర్యాదు

**-న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు**

**-డ్రైనేజీ మూసివేతతో స్థానికుల అవస్థలు..!**

**-ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులని బెదిరింపులా..?**

**-గ్రామ సర్పంచ్, సెక్రటరీ స్పందించాలని బాధితుడు శశాంక్ డిమాండ్**

మహదేవపూర్, జనవరి 19, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై బాధితుడు జక్కం శశాంక్ గళమెత్తారు. తన ఇంటి ప్రహరీ గోడపై అక్రమంగా షెడ్డు నిర్మించడమే కాకుండా, ప్రజా అవసరాల కోసం ఉన్న డ్రైనేజీ కాలువను మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు.



**-బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..**

కాళేశ్వరం గ్రామ పంచాయతీలోని 9వ వార్డులో గత 12 ఏళ్లుగా జక్కం శశాంక్ నివసిస్తున్నారు. అయితే ఆయన ఇంటి పక్కనే నవసించే సయ్యద్ జమీల్ అతని కుమారుడు సయ్యద్ పర్వేజ్ కలిసి శశాంక్ ఇంటి ప్రహరీ గోడను ఆనుకుని, రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ కాలువను ఆక్రమించి అక్రమంగా రేకుల షెడ్డును నిర్మించారు.

**-మురుగునీరు నిలిచి ప్రాణసంకటంగా మారిన నివాసం..**

ప్రజా ఉపయోగం కోసం ఉన్న డ్రైనేజీని మూసివేయడం వల్ల శశాంక్ ఇంటితో పాటు చుట్ట పక్కల ఉన్న సుమారు పది ఇళ్ల మురుగునీరు, వర్షపు నీరు బయటకు వెళ్లే దారి లేక అక్కడే నిలిచిపోతుంది. దీనివల్ల విషపురుగులు, క్రిమి కీటకాలు చేరుతున్నాయని, స్థానికులు తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్డు కారణంగా రోడ్డుపై లారీలు నిలపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**-బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణ..!**

తమ ఇంటి గోడపై డ్రైనేజీ అక్రమ నిర్మాణం ఏంటని ప్రశ్నిస్తే..సదరు వ్యక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒక ఎస్సీ మహిళను ముందు పెట్టి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిస్తామని బెదిరిస్తున్నట్లు శశాంక్ ఆరోపించారు. న్యాయం అడిగితే తప్పుడు కేసులు పెడతామని భయబ్రాంతులకు గురిచేయడం సమంజసం కాదన్నారు.

**-అధికారులు స్పందించాలి...**

ఈ అక్రమ నిర్మాణంపై ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ స్పందించి తక్షణమే విచారణ జరిపి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని శశాంక్ డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేసి, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ ఆయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## పలిమెల ప్రజావాణీలో రెండు వినతుల స్వీకరణ

పలిమెల, జనవరి 19, ప్రభాతవార్త



పలిమెల మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అధికారులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో మొత్తం 2 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో తహశీల్దార్, గిర్ధావర్‌లు పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. పంకెన, సర్వాయిపేట క్లస్టర్‌లకు చెందిన జీపీఓలు కార్యక్రమంలో హజరై ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజావాణీలో అందిన దరఖాస్తులను ఆయా శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హమీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## నేడు పద్మశాలి ప్రజా ప్రతినిధులకు సన్మానం

భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పద్మశాలి ప్రజాప్రతినిధులకు సన్మానం నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం పట్టణ అధ్యక్షులు శేఖర్ నాని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో మంగళవారం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తోపాటు, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పద్మశాలి కులానికి చెందిన వారు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక, ప్రమాణ స్వీకారం, ఎన్నికైన వారికి సన్మాన కార్యక్రమం తో పాటు జిల్లాలోని 11 మండలాల అధ్యక్షులకు సన్మానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ఇతర నాయకులు హాజరవుతున్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి అధిక సంఖ్యలో పద్మశాలి కులస్తులు హాజరుకావాలని కోరారు.

## అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఉచిత ఉద్యోగం కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత ఉద్యోగ శిక్షణ కరపత్రం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థుల కోసం టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, రైల్వే మరియు స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ఉద్యోగాలకు సంబంధించిన 5 నెలల ఉచిత శిక్షణ కార్యక్రమం కరపత్రాన్ని సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఈ. ఇందిర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ స్టడీ సర్కిల్, వరంగల్ నందు 20.02.2026 నుండి 19.07.2026 వరకు నిర్వహించనున్న ఈ ఉచిత శిక్షణకు సంబంధించి ప్రవేశాల కోసం ప్రిలిమినరీ ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, వారి వార్షిక ఆదాయం రూ.3,00,000/- (మూడు లక్షలు) మించకూడదని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా 30 లోపు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8న ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు యస్సీ స్టడీ సర్కిల్, వరంగల్ నందు ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ అందించబడుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ విలువైన అవకాశాన్ని అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# భూపాలపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**-మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం**

**-రూ.1.20 కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ**

**-రూ.3 కోట్లతో అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులు ప్రారంభం**

**-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భూపాలపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీలోని 5, 6, 7, 26వ వార్డుల్లో 3 కోట్ల రూపాయల వ్యయంతో అటవీ రక్షణ గోడ నిర్మాణ పనులు ప్రారంభించి, మహిళా సంఘాలకు కోటి రూపాయల బ్యాంకు లింకేజీ, 20 లక్షల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అడవి జంతువుల బెడద నివారణకు రక్షణ గోడ నిర్మాణం చేపట్టామని, మహిళల గౌరవం, ఆర్థికాభివృద్ధికి ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేకుండా రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ, ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అర్హులందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో మహిళలకు సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ 30 వార్డుల అభివృద్ధికి సిసి రోడ్లు, మురుగు కాలువలు, అన్ని కులాల వారికి కమ్యూనిటీ హాల్స్, బైపాస్ రోడ్డు, నాలుగు వరుసల రహదారి, పారిశ్రామిక పార్క్, పార్కులు, ఏటీసీ కేంద్రం, నర్సింగ్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, ఆరోగ్య సదుపాయాల కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తన హయాంలో అభివృద్ధి జరగకపోతే ఓట్లు అడగనని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇందిరా మహిళ శక్తి కాంటీన్, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులకు స్థల కేటాయింపు, యూనిఫామ్ కుట్టింపు వంటి చర్యల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. సమావేశంలో ఎస్పీ సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శ్ర, మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్, మెప్మా పీడీ రాజేశ్వరి, ఇతర అధికారులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని మహిళలకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.పురపాలక సంఘాల్లో మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు పంపిణీ అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామ కృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య, సిడిఎంఏ టికె శ్రీదేవి పాల్గొన్నారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇందిరమ్మ చీరెలు పంపిణీపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డీఆర్డీఓ, మెప్మా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చీరల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి ఆర్డీఓ హరికృష్ణను ప్రత్యేక అధికారిగా నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్వయం సహాయక సంఘాలలో సభ్యులు కాని మహిళలకు చీరల పంపిణీకి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు వార్డుల వారీగా సిబ్బందికి విధులు కేటాయించాలని, రానున్న మూడు రోజుల్లో పంపిణీని పూర్తిచేయాలని ఆదేశించారు. 1 నుంచి 10వ వార్డుల వరకు పర్యవేక్షణకు ఏపీఎంలను నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శ్ర, డీఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించరాదని తెలిపారు.కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు వ్రాసే చీటీలో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శ్ర, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ వల్లా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి..

**-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-జిల్లా ప్రజావాణిలో 27 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 27 దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తులను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ మెంట్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు రానున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, అందువల్ల అధికారులు పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లక్కీడ్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి**

మహదేవపూర్, జనవరి 19, ప్రభాతవార్త



తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో అనుమతి లేని లక్కీ డ్రాల్లో పెట్టుబడులు పెట్టి ప్రజలు మోసపోవద్దని కాళేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ జి. తమాషా రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.గత కొద్దిరోజులు క్రితం కాళేశ్వరం గ్రామంలోని ఎస్ఎస్ ఆర్ లాడ్జిని ఎక్కువ ధరకు అమ్ముకోవాలనే ఉద్దేశంతో, నిబంధనలకు విరుద్ధంగా లక్కీ డ్రా నిర్వహిస్తున్న లాడ్జి యజమాని సంతోషం శ్రీనివాస్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సదరు లాడ్జిని సీజ్ చేయాలని మరియు లక్కీ డ్రా ఫలితాల ఆధారంగా ఎవరికీ రిజిస్ట్రేషన్లు చేయకూడదని సంబంధిత అధికారులకు పోలీసులు లేఖ ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..అనుమతులు లేకుండా లక్కీ డ్రాలు నిర్వహించి ప్రజలను మోసం చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్ఎస్ ఆర్ లాడ్జికి సంబంధించిన లక్కీ డ్రా కూపన్లు ఎవరైనా అమ్మినా లేదా ఎక్కడైనా డ్రా నిర్వహించాలని చూసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి....**

తొర్రూరు జనవరి 19 ప్రభాతవార్త

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు సోమవారంతొర్రూరు పట్టణంలోని బిఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా (లీనిశిలీతి) తొర్రూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల సబ్సిడీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు..మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, సబ్సిడీలు అందిస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నదని తెలిపారు.ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో భాగంగా తొర్రూరు పట్టణానికి చెందిన 114 స్వయం సహాయక సంఘాలకు రూ.22,30,982/ విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులైన మహిళలకు అందజేశారు. ఈ రుణాలను ఉపయోగించి మహిళలు చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని వారు సూచించారు..అలాగే మహిళలు సంఘటితంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని, స్వయం సహాయక సంఘాలు సామాజిక మార్పుకు శక్తివంతమైన వేదికలని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా దీశిదీతి మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఎమ్మార్వో , ఎంపీడీఓ , మెప్మా అధికారులు, తొర్రూరు పురపాలక సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా,మడికొండ పోలీస్ఖిఅరైవ్ అలైవ్ఖికార్యక్రమం

**కాజీపేట్ జనవరి19(ప్రభాతవార్త)**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మడికొండ సెంటర్ వద్ద మడికొండ పోలీస్ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఖిఅరైవ్ అలైవ్ఖి ప్రోగ్రామ్,జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించ ారు.అందులో మడికొండ పరిధిలో మడికొండ సెంటర్, లో(ఓ.ఆర్.ఆర్,ఎలకుర్తి ఎక్స్ రోడ్,)(ఓ.ఆర్.ఆర్,ధర్మసాగర్ అప్రోచ్ రోడ్స్,)(బట్టుపల్లి చింతలు,)మొదలగు ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను కూడా ఈ కార్యక్రమానికి పిలిచి వారి మనోవేదనను ప్రజలందరికి తెలిసేలా చేశారు. ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల. కిషన్ మాట్లాడతు రోడ్డు ప్రమాదాలు నివారించాల్సిన భాద్యత ప్రజలందరి మీద ఉంది. ఒక కుటుంబం లో ఒక వ్యక్తి మరణించడం అంటే అతను మన మధ్యనుండి కోల్పోవడం కాదు ఒక కుటుంబం రోడ్డు మీద పడడం అని మనిషి జీవితం చాలా విలువైనది చెప్పి భాధిత కుటుంబాలను చూపిస్తూ ఇందులో ఒక తండ్రిని కోల్పోయిన పిల్లలు,ఒక కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులు, ఒక భర్తను కోల్పోయిన భార్య, ఇలా అందరు




ఒక్కొక్కరినికోల్పోయారు.చనిపోయిన వారి అందరి సగటు వయసు 2040 ఎల్లలోపు వారే చనిపోయారు. దీనికి ప్రాథమిక కారణాలు హెల్మెట్ లేకపోవడం, అతి వేగం, మద్యం సేవించడం వంటివి ఉన్నాయి. పోలీస్ వారు వెహికల్ చెకింగ్ చేసి ఫైన్స్ విధించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీస్ వారు పట్టుకున్న చాలా మంది వాహనదారులు మమ్మల్ని తిట్టుకుంటారు. కానీ వారు జాగ్రత్తగా గమ్యం చేరడం కోసం వారికి ఒక హేచ్చరికలాగా ఉండాలని మేము చెకింగ్ చేస్తాము. అంతే కానీ ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదని ప్రజలకు,తెలియపరిచారు.దయచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తి గతంగా భాద్యత వహించాలని అక్కడ విచ్చేసిన ప్రజలతో ప్రమాణం కూడా చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై,పి.రాజ్,కుమార్,ఎస్సై,జె.రాజబాబు, హెడ్ కానిస్టేబుల్ జి.జయరాజ్,పోలీస్,సిబ్బంది,వాహనదారులు,మడికొండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ను బొంద పెట్టడం ఎవరి తరం కాదు

**జనవరి 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఇటీవల ఖమ్మం బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీ గద్దెలను కూల్చాలి అని సభలో బహిరంగంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ముఖ్యమంత్రిగా మీకు తగునా అని బిఆర్ఎస్ నాయకులు కత్తెరపెల్లి దామోదర్ అన్నారు. అలాగే ప్రభుత్వంలో హోంశాఖ బాధ్యతలను సైతం నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి శాంతి భద్రతలను కాపాడవలసిన మీరే విఘతం కలిగించే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని



దామోదరన్నారు, ఈ సందర్భంలో రాష్ట్ర డిజిపి పోలీస్ శాఖ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సాధించిన పార్టీని బొంద పెట్టండి అని మాట్లాడడం ముఖ్యమంత్రి అవివేకానికి నిదర్శనం అని అన్నారు.ఇంకా చెప్పాలంటే పాలస్తీనా, హమాస్ దేశాలకు చెందిన నాయకుల లాగా రేవంత్ రెడ్డి వ్యవహార శైలి ఉందని, ఇకనైనా ముఖ్యమంత్రి హోదాకు తగినట్లుగా మాట్లాడాలని లేదంటే త్వరలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, దామోదర్ అన్నారు.

## మర్రిపల్లిగూడెం రెడ్డి సంఘం అధ్యక్షులుగా రిక్కల శివారెడ్డి ఏకగ్రీవం

**ప్రభాతవార్త సుబేదారి:**



మర్రిపల్లిగూడెం గ్రామంలో సోమవారం రోజు రంగనాయక స్వామి దేవస్థానం ఆవరణంలో నూతనంగా ఏర్పడిన రెడ్డి సంఘం అధ్యక్షులుగా రిక్కల శివారెడ్డి ఉపాధ్యక్షులుగా కొలను వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కోలను రాము రెడ్డి క్యాషియర్ గా వంగ శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులను మరియు కోశాధికారులను సంఘ సభ్యులు సన్మానించడం జరిగింది . సమ్మక్క సారక్క కమిటీ చైర్మన్ నూతనంగా ఎన్నిక కాబడిన రిక్కల నారాయణ రెడ్డి గారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఎన్నికైన నూతన సంఘం 320బి లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ రిక్కల నారాయణరెడ్డి గారు మరియు పలువురు సంఘ సభ్యులు అభినందించారు.ఈ సర్వసభ్య సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ 2026 ను ఆవిష్కరించిన గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్

**ప్రభాతవార్త సుబేదారి**



:హనుమకొండ జిల్లా గ్రంధాలయ కార్యాలయంలో సోమవారం రోజు ఉదయం జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వార్త కుటుంబ సభ్యులకు పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు నిజాన్ని నిర్భయంగా తెలియజేస్తూ వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తాపత్రిక వెలుగొందుతుందన్నారు ఈ కార్యక్రమంలో అజీజ్ ఖాన్ తో పాటు కాంగ్రెస్ నాయకులు బెన్నీ లక్ష్మణ్ కందుల సృజన్ బీసీ సెల్ అధ్యక్షులు బొమ్మతి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సందెల.విజయ్ కుమార్



**కాజీపేట్ జనవరి19(ప్రభాతవార్త)**

కాజీపేట్ మండలం పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ ఇంపీరియల్ కాలనీకి చెందిన ఎలిజాల పృథ్వీరాజ్ తండ్రి,ఎలిజల. సెబాస్టియన్ మరణించగా,తన పార్థివ దేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్,సందెల. విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చిన్న,విక్రమ్ రెడ్డి,దేవదాస్,కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ భద్రతలో పోలీస్ సేవలు మరువలేనివి,

**కాజీపేట్ జనవరి19(ప్రభాతవార్త)**

కాజీపేట్ మండలంలోని మడికొండ మెయిన్ రోడ్డు నందు మడికొండ సీఐ,పుల్యాల.కిషన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి,మాజీ కార్పొరేటర్ తోట్ల.రాజు యాదవ్ పాల్గొని ఈ సందర్భంగామాట్లాడుతూ ప్రజలు రోడ్డుపైన ప్రయాణం చేస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలు హెల్మెట్ సీట్ బెల్టు మద్యం తాగి వాహనాలు నడ రాదు అదేవిధంగా అతిగా వేగంగా రాంగ్ రూట్లో ప్రయాణం చేయరాదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో,ఎస్సైలు,జె.రాజబాబు,పి. రాజ్ కుమార్.బిల్లా.రవీందర్,బైరి. లింగమూర్తి,పైడిపాల.రఘు,దువ్వ.శ్రీకాంత్,పల్లెపు.అర్జున్,కుర్ల.మోహన్,నా గరాజు,కృష్ణారెడ్డి,కొప్పుల.నవీన్,పోనుగంటి.వెంకటరావు,పల్లవి.యాదగిరి,కా ర్తీక్,ఆరూరి.బాబు,అశోక్,దస్తగిరి,తదితరులు,పాల్గొన్నారు.

## ఇందూ జ్ఞాన వేదిక జమ్మికుంట కమిటీ ఆధ్వర్యంలో వేమన భగవాన్ ఊరేగింపు



**జనవరి 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సోమవారం హనుమకొండ పట్టణంలో వేమన భగవాన్ ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. 19012026 సోమవారం ఉదయం హన్మకొండ పట్టణం ఫేస్ 2 ఎలైట్ స్కూల్ వెనుక ప్రాంతం లో వేమన ప్రతిమ కొలువు తీర్చి పూజలు చేసి అనంతరం త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మి కుంట కమిటీ ఆధ్వర్యంలో!! వేమన భగవాన్ వారి ఊరేగింపు వేడుకలు "టీఎన్జీవో కాలనీ ఫేస్ 2 నుండి శ్యామల గార్డెన్స్ వరకు అంగరంగ వైభవంగా జరిగింది.. ఎన్జీఎస్ కాలనీ ఫేస్ 2 కార్పొరేటర్ సిరంగి సునీల్ హైకోర్టు లాయర్స్ పాత్రికేయ మిత్రులు ,ప్రబోధ సేవా సమితి కి చెందిన ఉత్తర తెలంగాణ కమిటీల సభ్యులు పాల్గొని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించిన అనుభవ జ్ఞానమైన వంద ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రదర్శిస్తూ వేమన భగవాన్ ఊరేగింపు వేడుకలు జరుపుకోవడం జరిగినది..ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మికుంట కమిటీ అధ్యక్షుడు ఎస్.పి. వెంకటాచార్యులు, ఎస్పీ రాధిక , శశికాంత్, దివ్య, రాజు, భార్గవి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.. మరియు భువనగిరి, చేర్యాల, జనగామ, తొర్రూరు, వరంగల్, మహబూబాబాద్, ఎల్కతుర్తి ల నుండి భక్తులు, నగర వాసులు 1000 మంది పైగా పాల్గొన్నారు. ఊరేగింపు, వేమన జయంతి ఉద్దేశ్యం: దేవుడే మనిషి గా అవతరించి మనిషి.గా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే వేమన అని ఆయనను అందరూ దైవం గా గుర్తించాలి అని., వేమన పద్యాలు లో భగవద్గీత జ్ఞానమే ఉంది కాబట్టి సాక్షాత్తు భగవంతుడే అని ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తున్నాము అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్

**కాజీపేట్ జనవరి19(ప్రభాతవార్త)**



కాజీపేట్ మండలం పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ డీజిల్ కాలనీ శాంతినగర్ కి చెందిన రాజమణి అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని తన పార్థివ దేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన 47 డివిజన్ కాంటెస్ట్కార్పొరేటర్,సందెల. విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చిన్న,సతీష్, సమ్మయ్య,వక్కల కుమార్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.